షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 343 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 31 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 343 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 31 October 2024 PAGES : 8 PRICE : 5/-




## భారత్‌లో కింగ్ చార్లెస్ దంపతుల సీక్రెట్ పర్యటన

- వెల్‌నెస్ కేంద్రంలో థెరపీ చికిత్సలు..!
- బెంగళూరులో నాలుగు రోజులు రహస్యంగా గడిపిన కింగ్ చార్లెస్ దంపతులు
- వెల్నెస్ ట్రీట్‌మెంట్ కోసం ఎస్ఐహెచ్ఎచ్‌సీకు రాక
- ప్రైవేటు పర్యటన కావడంతో హంగూ ఆర్భాటం లేకుండా గడిపిన వైనం
- సింహాసనాన్ని అధిష్టించకముందు తొమ్మిదిసార్లు ఈ కేంద్రాన్ని సందర్శించిన కింగ్ చార్లెస్

# ఉచిత గ్యాస్.. దీపావళి కానుక

- 1న శ్రీకాకుళంలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- పెట్రోలియం సంస్థలకు రూ. 894 కోట్ల సబ్సిడీ మొత్తం చెక్కు అందజేసిన సిఎం చంద్రబాబు
- 'దీపం-2' పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం
- దీపావళి కానుకగా అమల్లోకి సూపర్ సిక్స్ ఉచిత సిలిండర్ల పథకం
- మొదటి విడతకు అయ్యే ఖర్చు రూ.894 కోట్ల మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు అందజేసిన సీఎం చంద్రబాబు
- నిన్నటి నుంచి అమల్లోకి దీపం -2 పథకం
- 1వ తేదీన శ్రీకాకుళంలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం




అమరావతి

సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. దీపం-2 పథకానికి రాష్ట్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన యేడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు. బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ లో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వం పెట్రోలియం సంస్థలకు చెక్కు అందజేసింది. - మిగతా3లో



## అప్పుడు ఎంవోయూ చేశారు.. ఇప్పుడు రాజకీయం చేస్తున్నారు..

- 'జగన్ బెయిల్ రద్దు కుట్ర' వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల
- షేర్ల బదలాయింపుకు, జగన్ బెయిల్ రద్దుకు సంబంధం లేదన్న షర్మిల
- జగన్ బెయిల్ రద్దు కుట్ర వ్యాఖ్య ఈ శతాబ్దపు జోక్ అన్న షర్మిల
- ఈడీ గతంలోనూ కంపెనీల ఆస్తులను అటాచ్ చేసిందని వెల్లడి
- కానీ ట్రేడింగ్, బదిలీలను మాత్రం ఆపలేదన్న షర్మిల

అమరావతి

జగన్ మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేసేందుకు కుట్ర జరుగుతోందని అనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని, ఈడీ అటాచ్ చేసింది షేర్లను కాదని.. రూ. 32 కోట్లు విలువ చేసే కంపెనీ స్థిరాస్తి మాత్రమేనని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ బెయిల్ రద్దు చేసేందుకు కుట్ర జరుగుతోందని వైసీపీ నేతలు - మిగతా3లో



## టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు

- పాలకమండలిలో తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు
- 24 మంది సభ్యులతో పాలకమండలి
- ఏపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు చోటు
- తెలంగాణ నుంచి నన్నూరి నర్సిరెడ్డికి చోటు

అమరావతి

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి చైర్మన్‌గా బీఆర్ నాయుడు నియమితులయ్యారు. టీటీడీ చైర్మన్, సభ్యులను ఈరోజు సాయంత్రం టీటీడీ ప్రకటించింది. 24 మంది సభ్యులతో పాలకమండలిని - మిగతా3లో

# టార్గెట్ విజన్-2047

- ఏపీ సీఎం చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈవో భేటీ
- 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నవ్యాంధ్రను అభివృద్ధి చేయడమే లక్ష్యం
- ఏడాదికి 15 శాత వృద్ధిరేటు సాధన ధ్యేయంగా ప్రణాళికను రూపొందించాం
- రాష్ట్ర, జిల్లా , నియోజకవర్గం వారిగా లక్ష్యాలను తయారు చేసుకున్నామని వెల్లడి



అమరావతి

నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం ఏపీ సీఎం చంద్రబాబుతో బుధవారం భేటీ అయ్యారు. ఏపీ సచివాలయంలో అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. విజన్ డాక్యుమెంట్-2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నవ్యాంధ్రను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా, ఏడాదికి 15 శాత వృద్ధిరేటు సాధన ధ్యేయంగా ప్రణాళికను రూపొందించామని సీఈవోకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును వెల్లడించారు. రాష్ట్ర, జిల్లా , నియోజకవర్గం వారిగా లక్ష్యాలను తయారు చేసుకున్నామని వెల్లడించారు. వ్యవసాయం ఆక్వా కల్చర్ రంగాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని నీతి ఆయోగ్‌కు వివరించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, - మిగతా3లో



## వ్యూహాం మార్చిన బీజేపీ

- ఈసారి ఎక్కువ ర్యాలీల్లో ప్రచారం చేసేది మోదీ కాదు
- ప్రచారబరిలోకి మహాయుతి కూటమి, మహా వికాస్ అఘాడి అగ్రనేతలు
- 50కి పైగా బహిరంగ సభల్లో బీజేపీ అగ్రనేతలు పాల్గొనేందుకు సన్నాహాలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు



పాఠకులకు, ప్రచురుణకర్తలకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు

సెలవు

నేడు దీపావళి పండుగ సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు కావున శుక్రవారం సంచిక వెలువడదు పునర్దర్శనం శనివారం.


# డిజిటల్ గవర్నెన్స్‌కు సహకరించండి

- అమెజాన్‌ను కోరిన లోకేష్
- భారత్‌లో డేటా విప్లవం ద్వారా ఏపీకి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు: మంత్రి నారా లోకేశ్
- ఐటీ సర్వ్ ఎలయెన్స్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏఐ సమర్థ వినియోగంతో పరిపాలనలో దీర్ఘకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చన్న మంత్రి
- రాజకీయాల్లో ఎత్తుపల్లాలు చూశానని వ్యాఖ్య
- తన స్థానాన్ని ప్రజలే నిర్ణయిస్తారన్న లోకేశ్
- ఆర్థికంగా స్థిరపడ్డాకే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రాజకీయాల్లోకి రావాలని సూచన



విజయవాడ

అమెరికాలో పర్యటిస్తున్న ఏపీ మంత్రి నారా లోకేష్ లాస్ వెగాస్‌లో నిర్వహిస్తున్న ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్నారు. వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని వారికి రిక్వెస్ట్ చేశారు. ఏపీలో ఉన్న మానవ వనరులు, భూమి లభ్యత, వాతావరణ పరిస్థితులు వారికి వివరించారు. దైనందిన పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. లాస్ వేగాస్ లోని ఐటీ సర్వ్ అలయెన్స్ సినర్జీ సదస్సుకు విశిష్ట అతిథిగా హాజరైన లోకేశ్... ఫైర్ సైడ్ చాట్ లో పారిశ్రామికవేత్త రవి తొట్టెంపూడి అడిగిన ప్రశ్నలకు వివరణాత్మకంగా సమాధానాలిచ్చారు. 23 దేశాల నుంచి 2,300 మంది పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో - మిగతా3లో




## సీఐడీ విచారణ ప్రారంభం

- ముంబయి నటి జెత్వానీ కేసులో కీలక పరిణామం
- జెత్వానీ, ఆమె పేరెంట్స్ నుంచి వాంగ్మూలం సేకరించిన అధికారులు
- ఈ కేసు తాలూకు డాక్యుమెంట్లు ఇబ్రహీంపట్నం పోలీసుల నుంచి స్వాధీనం

అమరావతి

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో సీఐడీ విచారణ ప్రారంభమైంది. ఈరోజు విచారణకు జెత్వానీ, ఆమె తల్లిదండ్రులు హాజరయ్యారు. ఇప్పటికే ఈ కేసును సీఐడీకి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో నిన్న (మంగళవారం) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నుంచి రికార్డులు సీఐడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ కేసులో ఏ1గా ఉన్న కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో విద్యాసాగర్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో సీఐడీ అధికారులు పిటిషన్ వేశారు. సీఐడీ విచారణ ప్రారంభం - మిగతా3లో

# డిజిటల్ గవర్నెన్స్‌కు సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... 1992లో విడుదల చేసిన ఒక జీఓ కారణంగా ఇంటర్మీడియట్ లో దివ్యాంగులు కేవలం 5 సబ్జెక్టుల్లో మాత్రమే పరీక్షలు రాసే విధానం వల్ల ఇటీవల రాష్ట్రానికి చెందిన విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. నీట్ లో ప్రతిభ కనబర్చిన దివ్యాంగులు ఈ విషయాన్ని తన దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. వెంటనే అధికార యంత్రాంగాన్ని కదిలించి ఫ్రెష్ గా జీఓ విడుదల చేయడంతో వారికి ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ లాంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు లభించాయన్నారు. అధికారులు చొరవ చూపకపోతే వారి పరిస్థితి ఏమయ్యేది? గవర్నెన్స్ లో ఇటువంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఏఐని వినియోగించాలని భావిస్తున్నట్లు చెప్పారు. గవర్నెన్స్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.

**అభివృద్ధిలో ఇతర దేశాలతో పోటీపడతాం..**

రానున్న రోజుల్లో భారత్ లో డేటా విప్లవం రాబోతోంది. డేటా సేవల రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు దేశంలోకి రాబోతున్నాయి. అందులో వంద బిలియన్ డాలర్లను ఏపీకి రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో ఇతర రాష్ట్రాలతో కాకుండా ఇతర దేశాలతో పోటీపడతామన్నారు లోకేశ్. సవాళ్లను అవకాశాలుగా తీసుకుని పనిచేయడం తమకు అలవాటైందని పేర్కొన్నారు. ఇటీవల కృష్ణానదికి గత 248 సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా వరదలు వచ్చాయని గుర్తు చేశారు.
ఆ సమయంలో వ్యవసాయానికి వాడే డ్రోన్లను వరదబాధితులకు సాయం అందించేందుకు ఉపయోగించామని తెలిపారు. తమ ప్రయత్నం విజయవంతం కావడంతో డ్రోన్ల ద్వారా వివిధ రంగాల్లో సేవలు అందించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సమ్మిట్ లో 5 గిన్నిస్ రికార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రత్యేక డ్రోన్ పాలసీ తెచ్చినట్లు చెప్పారు. ఏఐ వినియోగంతో పాలనా పరమైన సమస్యలను అధిగమించడానికి త్వరలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇది అంతర్జాతీయస్థాయి నిపుణులను తయారు చేస్తుందని తెలిపారు.

**గత అయిదేళ్లూ ఏపీకి చీకటి యుగం..**

గత అయిదేళ్లూ ఏపీకి చీకటి యుగం అని మంత్రి లోకేశ్ అన్నారు. చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితంలో



ఎన్నో క్లిష్ట పరిస్థితులను చవి చూశారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం గురించి చెప్పాలంటే ఒక చాప్టర్ సరిపోదన్నారు. గత అయిదేళ్లలో ఇదివరకెన్నడూ లేనివిధంగా ఆయన చీకటి జీవితాన్ని అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. చేయని తప్పుకు రాజమండ్రి సెంట్రల్ జైలులో 53 రోజులు జైలుశిక్ష అనుభవించారని వాపోయారు. ఇకపై కొత్త చంద్రబాబు నాయుడును ప్రజలు చూడబోతున్నారని తెలిపారు.
2014–19 మధ్య ఆయన అభివృద్ధి చేసిన రాజమండ్రి సెంట్రల్ జైలులోనే బాబు గారిని నిర్బంధించడం కలిచివేసిందన్నారు. ఆనాటి పరిస్థితులు ప్రత్యక్షంగా చూసిన తన భార్య బ్రాహ్మణి ఇటువంటి రాజకీయాలు మనకు అవసరమా అని ప్రశ్నించినట్లు తెలిపారు. అయితే ఆ సమయంలో హైదరాబాద్ లో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి 45వేల మందికి పైగా హాజరుకావడంతో ఆమె తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. బ్రాహ్మణి సహకారం వల్లే తాను రాజకీయాల్లో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 226 రోజుల యువగళం పాదయాత్రలో ఆమె పూర్తి సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. తాను తన కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకునే సరికి ప్రతిరోజూ రాత్రి 11 గంటలు అవుతుందన్నారు. రాజకీయాల్లో రాణించాలంటే వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేయక తప్పదని పేర్కొన్నారు. రాజకీయాల్లో తాత ఎన్టీఆర్ లెగసీని కొనసాగించడం తనకు గర్వంగా ఉందన్నారు.

**రాజకీయాల్లో ఎత్తుపల్లాలను చూశాను..**

ఎత్తుపల్లాలను చూశానని లోకేశ్ పేర్కొన్నారు. రాజకీయాల్లో భవిష్యత్తు కోసం ఎవరైనా సేఫ్ సీటు ఎంచుకుంటారు. కానీ, తాను మాత్రం 1985 తర్వాత ఎన్నడూ గెలవని మంగళగిరి నియోజకవర్గాన్నిఎంచుకున్నట్లు తెలిపారు. 2014లో పోటీచేసి 5,300 ఓట్ల తేడాతో ఓటమి పాలైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటూ సేవలందించానని తెలిపారు. ఫలితంగా ఇటీవల ఎన్నికల్లో తనను అక్కడి ప్రజలు 91వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారని హర్షం వ్యక్తం చేశారు. గెలుపుఓటములతో సంబంధం లేకుండా నిత్యం జనంలో ఉండే నేతలనే ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. జాతీయస్థాయి రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తారా అన్న ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ... తన రాజకీయ భవిష్యత్తును ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. శాఖలు నిర్ణయించే సమయంలో లక్షలాది మంది భావిభారత పౌరుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న విద్యాశాఖను ఎంపిక చేసుకున్నట్లు చెప్పారు. సవాల్ గా తీసుకుని విద్యా వ్యవస్థలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టానన్నారు. ప్రస్తుత రాజకీయాలు సంక్లిష్టంగా మారాయని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాతే రాజకీయాల్లోకి రావాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ రాజకీయ విశ్వవిద్యాలయం లాంటిదని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కీలక స్థానాల్లో ఉన్న నేతల మూలాలు టీడీపీతోనే ముడిపడి ఉన్నాయన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పనిచేస్తాం..**

అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పని చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. విశాఖపట్నాన్ని ఐటీ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. త్వరలో అక్కడ టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. పారిశ్రామీకరణ నేపథ్యంలో వ్యవసాయరంగం దెబ్బతినకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ పెట్టుబడులు, ఉత్పాదకతకు మధ్య పొంతన లేకపోవడంతో గిట్టుబాటు సమస్య ఏర్పడుతోందని తెలిపారు. రాయలసీమలో బంగారం పండే భూములున్నాయని పేర్కొన్నారు. తాను పాదయాత్ర నిర్వహించే సమయంలో మామిడి, అరటి, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలు పండించే రైతులు తనను కలిసి పలు సమస్యలను తెలియజేశారన్నారు. అంతర్జాతీయంగా గిరాకీ ఉన్న రకాలను సాగుచేయాల్సిందిగా తాను వారికి సూచించినట్లు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడం, మార్కెట్ ఇంటర్వెన్షన్ తో రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 2017లో ఐటీ సర్వ్ సదస్సుకు వచ్చానని, మళ్లీ ఇదే సదస్సుకు హాజరై మిత్రులను కలవడం ఆనందంగా

# అప్పుడు ఎంవోయూ చేశారు.. ఇప్పుడు రాజకీయం చేస్తున్నారు..

-మొదటిపేజీ తరువాయి

చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆమె బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. షేర్ల బదలాయింపుపై ఎటువంటి ఆంక్షలు, అభ్యంతరాలు లేవని, స్టేటస్ కో ఉన్నది షేర్స్ మీద కాదని. గతంలో కూడా ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసినప్పటికీ.. వాటి షేర్లు.. స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్, బదిలీలను మాత్రం ఆపలేదని అన్నారు. 2016 లో ఈడీ, భూములను అటాచ్ చేసినందువల్ల షేర్ల బదిలీ చేయకూడదని వింతగా వారు చెప్పడం హాస్యాస్పదమన్నారు. 2019లో షర్మిలా రెడ్డికి 100 శాతం వాటాలు బదలాయిస్తామని జగన్ స్పష్టంగా పేర్కొంటూ ఎంవోయూ మీద సంతకం చేశారని.. అప్పుడు బెయిల్ రద్దు అవుతుందని తెలియదా అని షర్మిల ప్రశ్నించారు. 2021లో క్లాసిక్ రియాలిటీ, సండూర్ పవర్‌కు చెందిన , సరస్వతి షేర్లను రూ. 42 కోట్లకు అమ్మ విజయమ్మకు ఎలా అమ్మారని నిలదీశారు. అప్పుడు స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా అన్నారు. అలాగే జగన్, భారతి రెడ్డి తమ షేర్స్ పై సంతకం చేసి.. విజయమ్మ ఫోలియో నెంబర్లతో సహా రాసి గిఫ్ట్ డీడ్ ఇచ్చారని.. షేర్స్ ట్రాన్స్‌ఫర్‌కు, బెయిల్ రద్దుకు సంబధం లేదన్న విషయం తెలుసు కాబట్టే అప్పుడు అవి చేశారని అన్నారు. ఇప్పుడు మాత్రం రాజకీయాలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఎన్సీఎల్‌టీలో కేసు ఉంది కాబట్టే.. షేర్స్ గురించి మాట్లాడితే అది సబ్ జుడీస్ అవుతుందని.. కొడుకు (జగన్) బెయిల్‌కు వచ్చిన ఇబ్బంది ఏమి లేదని విజయమ్మకు తెలుసన్నారు. విజయమ్మ లేఖ తాను రాయకపోతే... ఆ లేఖతో సంబంధం లేదని, అది నేను రాయలేదని, స్వయంగా లేఖను ఖండించే వారు కదా అని వైఎస్ షర్మిలా రెడ్డి వ్యాఖ్యానించారు.

**అమ్మ ఆవేదన**

'తల్లిదండ్రులకు పిల్లలంతా సమానమే! కానీ... ఒక బిడ్డ మరో బిడ్డకు అన్యాయం చేస్తుంటే చూసి తట్టుకోవడం చాలా కష్టం. అన్యాయం జరిగిన బిడ్డ పక్షాన ఉండి మాట్లాడటం తల్లిగా నా విధి. నా ధర్మం'... అని వైఎస్ జగన్మోహన్ రెడ్డి, షర్మిల తల్లి విజయలక్ష్మి పేర్కొన్నారు. అన్నా చెల్లెలి మధ్య కొన్నేళ్లుగా అంతర్గతంగా, కొన్నాళ్లుగా బహిరంగంగా సాగుతున్న



వివాదంపై తల్లి విజయలక్ష్మి తొలిసారిగా తన భావాలను అందరితో పంచుకున్నారు. 'వైఎస్ రాజశేఖర రెడ్డిని అభిమానించే వారికి...' అంటూ మంగళవారం 3 పేజీల బహిరంగ లేఖ రాశారు. తమ కుటుంబ ఆస్తులకు సంబంధించి వైఎస్ అంతరంగం, ఆదేశాలతోపాటు తన అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. షర్మిలకు జగన్ అన్యాయం చేస్తున్నారని స్పష్టం చేశారు. జగన్ తరఫున వకాల్తా పుచ్చుకుని మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఆడిటర్‌గా విజయసాయి రెడ్డి, ఇంటి బంధువుగా వైవీ సుబ్బారెడ్డికి అన్నీ తెలిసీ ఇలా మాట్లాడటం బాధాకరమన్నారు. 'ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు' అని హెచ్చరించారు. ఇప్పటికీ తాను స్పందించకపోతే ఈ వివాదం, అసత్యాల పరంపర కొనసాగుతుందని... అందుకే ఈ లేఖ రాయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

**తల్లి మనసు...**

తమ తండ్రి వైఎస్ జీవించి ఉండగా ఉన్న కుటుంబ ఆస్తులన్నింటినీ సమానంగా పంచాలన్నది ఆయన ఆదేశమని షర్మిల పేర్కొంటుండగా... 'ఆ ఆస్తుల్లో నీకు హక్కులేదు. కేవలం ప్రేమాభిమానాలతో కొంత వాటా ఇద్దామనుకున్నా. ఇప్పుడు అది కూడా ఇవ్వను' అని జగన్ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. పైగా... ఆస్తుల పంపిణీపై గతంలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలు చేసేది లేదంటూ ఏకంగా తల్లీ చెల్లిపై నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్టీ)లో కేసు కూడా వేశారు. జగన్ లేఖ... దానికి ప్రతిగా షర్మిల లేఖాస్త్రం... కేసులతో కుటుంబ వివాదం రచ్చకెక్కింది. ఇదే నేపథ్యంలో మంగళవారం విజయలక్ష్మి ఆవేదన, ఆక్రోశంతో బహిరంగ లేఖ రాశారు. 'ఇదీ నిజం' అంటూ జగన్ వైఖరిని ఎండగట్టారు.

**ఆస్తులు పంచలేదు... ఇస్తామన్నదీ ఇవ్వలేదు**

'2019 వరకూ కలిసే ఉన్నాం. కుటుంబ ఆస్తుల్లో షర్మిలకూ సమాన వాటా ఉంది' అని విజయలక్ష్మి స్పష్టం చేశారు. షర్మిలను కుటుంబ వ్యాపారాల్లోకి రానివ్వలేదని... అయినప్పటికీ జగన్ కోసం నిస్వార్థంగా కష్టపడిందని, ఆయన అధికారంలోకి రావడంలో షర్మిల కృషి ఎంతో ఉందన్నారు. అదే సమయంలో... ఆస్తులను పెంచడంలో జగన్ కష్టం ఉందన్నదీ నిజమేనన్నారు. 'అవన్నీ కుటుంబ ఆస్తులు అన్నది నిజం. బాధ్యతగల కుమారుడిగా కుటుంబ ఆస్తులను సంరక్షించాలన్నది కూడా నిజం" అని తెలిపారు. వైఎస్ జీవించి ఉండగానే షర్మిలకు ఇప్పటికే ఆస్తులు పంచేశారంటూ వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. "పిల్లలు పెరుగుతున్న రోజుల్లో కొన్ని ఆస్తులు షర్మిల పేరిట, కొన్ని జగన్ పేరిట పెట్టారు. అది... ఆస్తుల పంపకం కానేకాదు" అని స్పష్టం చేశారు. ఆ ఆస్తులను పంచుకుందామనుకుంటున్న సమయంలో వైఎస్ దుర్మరణం పాలయ్యారని తెలిపారు. 2019లో సీఎం అయిన రెండు నెలలకు ఆస్తులు పంచేసుకుందామని జగనే ప్రతిపాదించారని చెప్పారు. "విజయవాడలో నా సమక్షంలోనే ఎవరికి ఏ ఆస్తులు అని ఎంవోయూ రాసుకున్నారు. షర్మిలకు హక్కు ఉంది కాబట్టే రూ.200 కోట్లు డివిడెండ్ ఇచ్చాడు. హక్కు ఉంది కాబట్టే అధికారికంగా ఎంవోయూ రాశారు. ఇవేవీ షర్మిలకు జగన్ గిఫ్టుగా ఇస్తున్నవి కావు. బాధ్యతగా ఇవ్వాల్సినవి" అని స్పష్టం చేశారు. కేసులు, ఈడీ కేసులు, జప్తుతో సంబంధం లేని సరస్వతి పవర్ వాటాలు 100 శాతం, ఎంవోయూలో లేని ఎలహంక ప్రాపర్టీ వందశాతం షర్మిలకు ఇస్తానని జగన్ అప్పుడే మాట ఇచ్చి, సంతకం చేశారన్నారు. అవి కూడా ఇప్పటికీ ఇవ్వలేదని ఆక్రోశించారు

# మహీధరరెడ్డికి బుజ్జగింపులు... తలొగ్గేనా

**ఒంగోలు :** ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీలో సీనియర్ నేతగా వున్న మాజీ మంత్రి మానుగుంట మహిధర్ రెడ్డి పార్టీ మారబోతున్నాడనే టాక్ జోరుగా నడుస్తోంది. నాలుగు సార్లు కందుకూరు ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్రానికి మంత్రిగా పనిచేసిన మహిధర్ రెడ్డి మొన్నటి ఎన్నికల ముందు నుంచే వైసీపీకి దూరంగా వుంటూ వస్తున్నారు. ప్రధానంగా కందుకూరు నియోజకవర్గంలో ముందు నుంచి మానుగుంట, దివి కుటుంబాల మధ్య రాజకీయాలు నడుస్తుండేవి. ఆ రెండు కుటుంబాల్లో ఏదో ఒక కుటుంబానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేవారు. ఆరు దశాబ్దాల నుంచి కందుకూరు నియోజకవర్గ రాజకీయాలను శాసిస్తుంది మానుగుంట కుటుంబం. మహిధర్ రెడ్డి తండ్రి ఆదినారాయణ రెడ్డి ఇక్కడి నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ పార్టీలో వున్న మహీధర రెడ్డి కందుకూరు నుంచి ఎమ్మెల్యే గా మూడు సార్లు గెలుపొందారు. కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల సమయానికి వైసీపీలో చేరిన మహీధర్‌రెడ్డి కందుకూరు నుంచి నాలుగో సారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయాల్లో సీనియర్ నేతగా వున్న మహిధర్ రెడ్డిని మొన్నటి ఎన్నికల్లో వైసిపి అధిష్టానం పక్కన పెట్టింది. 2019 నుంచి ఐదేళ్లు వైసిపి ఎమ్మెల్యేగా వున్న మహీధర్ రెడ్డికి అభ్యర్థుల మార్పులు చేర్పుల్లో భాగంగా మొన్నటి ఎన్నికల్లో టికెట్ కేటాయించలేదు. కందుకూరు టిక్కెట్ ను కనిగిరి ఎమ్మెల్యేగా వున్న బుర్ర మధుసూదన్ యాదవ్‌కు కేటాయించారు జగన్ . ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు మహీధర రెడ్డి వర్గీయులు. ఇదే సమయంలో మహిధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరి టిడిపి నుంచి పోటీ చేస్తాడని ప్రచారం కూడా జరిగింది మహిధర్ రెడ్డి వైసీపీలోనే కొనసాగారు.

## ఉచిత గ్యాస్.. దీపావళి కానుక

-మొదటిపేజీ తరువాయి

ఆ మొత్తం మంజూరుకు అంగీకారం తెలుపుతూ.. మొదటి సిలిండర్ కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం–2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. యేడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్నిలబ్ధిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది. కేంద్రం ఇచ్చే రూ.25ల రాయితీ పోను మిగిలిన రూ.876లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ.2,684 కోట్లు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడనుంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టార్గెట్ విజన్-2047

-మొదటిపేజీ తరువాయి

ఈజీ ఆఫ్ లీవింగ్, మౌలిక సదుపాయాలు, జనాభా నిర్వాహణ, డేటా సెంటర్లు, ఏఐతో వృద్ధిరేటును పెంచనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సలహాదారు, డైరెక్టర్లు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావులు కేశవ్, రాష్ట్రా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీఐడీ విచారణ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

కావడంతో మరోసారి జెత్వానీ, ఆమె తల్లిదండ్రుల స్టేట్‌మెంట్‌ను సీఐడీ అధికారులు రికార్డు చేస్తున్నారు. కాగా.. నటి జెత్వానీ కేసును సీఐడీ అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితుడైన వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ అరెస్ట్ అయి జైలుకు వెళ్లారు. ఇతర నిందితుల్లో డీజీపీ ర్యాంకు అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు, ఐజీ ర్యాంకు అధికారి కాంతి రాణా తాతా, డీఐజీ ర్యాంకు అధికారి విశాల్ గున్నీ, ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణ, మరో న్యాయవాది ఉన్నారు. ఈ క్రమంలో వీరందరినీ విచారించి కేసు నిలబెట్టాలంటే సీఐడీకి అప్పగించడమే సమంజసమని సర్కారు భావించింది. అడిషనల్ డీజీ ర్యాంకు అధికారి చీఫ్‌గా ఉన్న సీఐడీలో ఐజీ వరకు విచారించేందుకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ కేసులో పోలీసులు ఉన్నతాధికారులు ఉన్నందున సీఐడీకి అప్పగిస్తూ సర్కార్ ఉత్వర్వులు జారీ చేసింది. మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడు విద్యాసాగర్‌ను కస్టడీకీ అప్పగించాలని కోర్టులో సీఐడీ అధికారులు పిటిషన్ వేశారు. కుక్కల విద్యాసాగర్‌ను ఏడు రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని నిన్న (మంగళవారం) కోర్టులో సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై నిందితుడి తరపున కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 4కు వాయిదా పడింది. ఇదిలా ఉండగా.. నటి కాదంబరి జెత్వానీ ఫిర్యాదు ఆధారంగా జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ విజయవాడ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కుక్కల విద్యాసాగర్ హైకోర్టులో సవాల్ చేశారు. అయితే కోర్టులో విద్యాసాగర్‌కు ఎదురుదెబ్బే తగిలింది. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సెప్టెంబరు 20న విద్యాసాగర్ అరెస్టు సమయంలో ఆయన అరెస్ట్‌కు గల కారణాలు వివరించి పోలీసులు చట్టనిబంధనలు అనుసరించారని న్యాయమూర్తి స్పష్టం చేశారు. అరెస్టు సమయంలో పోలీసులు చట్టనిబంధనలు అనుసరించలేదన్న వాదనతో ఏకీభవించలేమన్నారు. విజయవాడ 4వ అదనపు చీఫ్ మేజిస్ట్రేట్ సెప్టెంబరు 23న ఇచ్చిన రిమాండ్ ఉత్తర్వులను కొట్టివేసేందుకు ఎలాంటి కారణాలు లేవని హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు.

## టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు...

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించింది. టీటీడీలో తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు దక్కింది. ఏపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు చోటు దక్కింది. టీటీడీ బోర్డు సభ్యులు... జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే), వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి (కోవూరు ఎమ్మెల్యే), ఎంఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే), పనబాక లక్ష్మి (కేంద్ర మాజీ మంత్రి), జాస్తి పూర్ణ సాంబశివరావు, నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ), శ్రీ సదాశివరావు నన్నపనేని, కృష్ణమూర్తి (తమిళనాడు), కోటేశ్వరరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, జంగా కృష్ణమూర్తి, దర్శన్ ఆర్ఎన్ (కర్ణాటక), జస్టిస్ హెచ్ఎల్ దత్ (కర్ణాటక), శాంతారామ్, పి.రామ్మూర్తి (తమిళనాడు), జానకీ దేవి తమ్మిశెట్టి, బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలంగాణ), అనుగోలు రంగశ్రీ (తెలంగాణ), బూరగాపు ఆనందసాయి (తెలంగాణ), సుచిత్ర ఎల్ల (తెలంగాణ), నరేశ్ కుమార్ (కర్ణాటక), డా.ఆదిత్ దేశాయ్ (గుజరాత్), శ్రీసౌరభ్ హెచ్ బోరా (మహారాష్ట్ర).

## పక్క చూపులు చూస్తున్న ధర్మాన

**శ్రీకాకుళం :** రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన సీనియర్ ఆయన. వైసీపీకి చెందిన ఆ నేత ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ మారతారని, రాజకీయ సన్యాసం తీసుకున్నారని ఆయన మౌనంపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ధర్మాన ప్రసాదరావు అంటే తెలుగు రాష్ట్రాలలో తెలియనివారు ఉండరు. మంచి వాక్చాతుర్యంతో పాటు రాజకీయ వ్యూ?హరచనలో ఆయనది అందెవేసిన చేయి. ఇంతటి గొప్ప నేత ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచి సైలెంట్ అయిపోయారు. పార్టీ కార్యకలాపాలకు సైతం దూరంగా ఉంటున్నారు. చివరకు తాను ఎంతగానో ఇష్టపడే దివంగత నేత జ.నా. రాజశేఖర్ రెడ్డి జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు సైతం దూరంగా ఉన్నారు. దాంతో ఆ సీనియర్ ఆలోచన ఏంటి అన్నది అంతుపట్టడం లేదు. తాడేపల్లిలో జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన శ్రీకాకుళం జిల్లా స్థాయి రివ్యూ సమావేశానికి సైతం ఆయన గైర్హాజరయ్యారు. దీంతో అందరి దృష్టి ప్రసాదరావుపైనే పడింది. ఎందుకు హాజరుకాలేదన్న అంశంపై పెద్దఎత్తున చర్చ నడిచింది. అత్యంత విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. ఆయన రాజకీయ వైరాగ్యంలో ఉన్నారని.. రాజకీయంగా ఎటువైపు అడుగులు వేయాలా? అని సమాలోచనలు చేస్తున్నారని తెలుస్తోంది. ప్రసాదరావు ఆలోచనలు అన్నీ కుమారుడు, రాజకీయ వారసుడు ధర్మాన రామమనోహర్ నాయుడు భవిష్యత్తు చుట్టూనే తిరుగుతున్నాయని ఆయన సన్నిహితులుచెబుతున్నారు. కుమారుడ్ని ఏ పార్టీలో చేర్పిస్తే రాజకీయంగా నిలదొక్కుంటారు అని ధర్మాన ప్రసాదరావు ఆలోచిస్తున్నారట. 2024 ఎన్నికల్లో కుమారుడికి శ్రీకాకుళం శాసన సభ టికెట్ ఇవ్వాలని జగన్‌నిఅడిగి భంగపడ్డారు ప్రసాదరావు. దాంతో ధర్మానకు ఆ ఆవేదన వెంటాడుతోందంట. ఈ కారణాలు విశ్లేషించుకున్న తరువాతే ధర్మాన వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారని ఆయన ఆంతరంగికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వైసీపీలో కొనసాగుతారా? లేక.. వదిలేస్తారా అన్న మీమాంస నెలకొంది. ధర్మాన ప్రసాదరావు మౌనం కొనసాగిస్తున్న కొద్దీ ఆయనపై రకరకాల ప్రచారాలు ఊపందుకుంటున్నాయి. ప్రస్తుతం ధర్మాన అన్న, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ కే మళ్ళీ జిల్లా పార్టీ పగ్గాలు అప్పజెప్పారు. ధర్మాన కృష్ణ దాస్ ఇప్పటికే మూడు సార్లు జిల్లా వైసిపి అధ్యక్షునిగా కొనసాగటంతో ఆయన స్థానంలో వేరొకరికి పార్టీ పగ్గాలు అప్పగించాలన్న ఆలోచన కూడా మొదట చేసారట జగన్ మోహన్ రెడ్డి. దానికోసం కొంతమంది జిల్లా నేతల పేర్లు కూడా సెలక్ట్ చేసారట. కానీ చివరి నిమిషంలో జిల్లాలోని సామాజిక సమీకరణాలు,పార్టీ పట్ల విధేయత, సీనియారిటీ, కుటుంబ నేపథ్యం వంటి అంశాల నేపథ్యంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన కృష్ణ దాస్ కే మళ్ళీ 4వ సారి జిల్లా అధ్యక్షుడిని చేసింది పార్టీ అధిష్టానం. అదే సందర్భంలో కళింగ సామాజికవర్గానికి చెందిన సీనియర్ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకి శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలికునిగా, మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు డాక్టర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం కార్యవర్గ కూర్పు చేసింది. పార్టీ ప్రతిపక్షంకి పరిమితి అయిన నేపథ్యంలో జిల్లా పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ధర్మాన కృష్ణదాస్ ముందు ఇప్పుడు అనేక సవాళ్లు ఉన్నాయి. కృష్ణ దాస్ ముందున్న మొదటి సవాల్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన తమ్ముడు, మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావును యాక్టివ్ చేయడం. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించిన తర్వాత ప్రమాణస్వీకారోత్సవానికి రావాలని పేరాడ తిలక్, డాక్టర్ అప్పలరాజులతో కలిసి కృష్ణ దాస్ తన తమ్ముడి బంగళాకు వెళ్లి కలిసారట.

## ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల కొట్లాట

సంస్కారం మరచి అసభ్యకరంగా ప్రవర్తించిన విద్యార్థులు



4

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పారిశ్రామికకరంగంలో జిల్లాను ముందువరుసలో ఉంచేలా చర్యలు తీసుకోవాలి



### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)
జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి సింగిల్ విండో ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాలులో బుధవారం జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా జిల్లాను పారిశ్రామికరంగంలో రాష్ట్రంలో ముందువరుసలో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సింగిల్ విండో పథకంలో జిల్లాలో 2023 నవంబర్ మాసం నుండి 2024 ఈ మాసం వరకు పరిశ్రమ ఏర్పాటుకు 2939 దరఖాస్తులు అందగా వాటిలో 2924

4

# జగన్ అక్రమ ఆస్తులను ప్రజలకు పంచాలి





### మీడియా సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి డిమాండ్

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, అక్టోబర్ 30)
జగన్ అక్రమస్తులను ప్రజలకు పంచాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశానికి బుధవారం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. వైయస్సార్ కుటుంబం గొడవ నడిరోడ్డుకు తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని ఆయన విమర్శించారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలా చేసాడో ఏమో గాని అప్పుడు వైయస్ అక్రమార్జన విషయం ఇప్పుడు బయట పడుతుందన్నారు. ఆస్తుల గొడవల వల్ల ఒక రాజకీయ పార్టీ సర్వ నాశనం అయిందని అన్నారు. దాదాపు 15 ఏళ్లుగా మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేశానని మా ఆస్తులు ఇంకా కరిగిపోయాయని, వైయస్సార్ ఫ్యామిలీ ఆస్తులు మాత్రం అంతకంతకు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రజల సొమ్మును అడ్డంగా దోచిన ఫలితంగానే ఇప్పుడు ఆస్తుల గొడవమొదలైందని, పంపకాల మధ్య తేడా వచ్చేసరికి ప్రతిపక్షాల మీదకు నెట్టేస్తున్నారని విమర్శించారు. జగన్ అక్రమస్తులను ప్రజలకు పంచే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దాని కోసం తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ప్రకాశం ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### పేద విద్యార్థినికి కళాశాల ఫీజు అందజేసిన వైనం

### సింగరాయకొండ ఎస్ఐ బి మహేంద్ర చేతుల మీదగా యాజమాన్యానికి అందజేత



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 30)
ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అన్న పెద్దలు చెప్పిన సామెత ఊరికే పోలేదు వివరాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి సింగరాయకొండ మండలం సోమరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పి ఎన్ సి ఏ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నటువంటి ఇత్తడి సుకన్య అనే విద్యార్థినికి కాలేజీ ఫీజు కట్టలేని స్థితిలో ఆ కుటుంబం పెద్దలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు ఒకవైపు కాలేజీ యాజమాన్యం ఫీజు కట్టాలని ఆమెపై ఒత్తిడి తెస్తున్నారు మరోపక్క కుటుంబ ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగానే కొట్టుమిట్టాడుతుంది సుకన్య చదువుకోవాలని ఎన్నో ఆశలు పెట్టుకుంది మరోపక్క కాలేజీ ఫీజు తలకు మించిన భారముగా తయారైంది. ఈ విషయాన్ని ఎట్టకేలకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ దృష్టికి ఇత్తడి గోపీచంద్ ఆయన దృష్టికి తీసుకువెళ్లినాడు మనసారా విన్న ప్రకాశం పోలీస్ బాస్ వెంటనే స్పందించి గోపీచంద్ చెప్పిన మాటలు దృష్టిలో పెట్టుకొని పోలీస్ బాస్ తన సొంత నిధులు ఆరువేల రూపాయలు సింగరాయకొండ ఎస్సై బి.మహేంద్ర చేతికి అందజేశారు. సోమరాజు పల్లి పి ఎన్ సి ఏ కళాశాల యాజమాన్యానికి సుకన్య తరఫున ఫీజు కట్టమని ప్రకాశం ఎస్పీ ఎస్సై బి మహేంద్ర కి ఆదేశాలు జారీ చేశాడు. వెంటనే ఆగ మేఘాల మీద ఎస్సై బి.మహేంద్ర కళాశాల యాజమాన్యం వద్దకు వచ్చి ఆరువేల రూపాయల నగదును సుకన్య తరఫున చెల్లించారు. ఈ నగదు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సుకన్య కి ఆమె చదువుకు సంబంధించిన ఫీజు కట్టమని ఇచ్చారని ఎస్ఐ బి.మహేంద్ర కళాశాల యాజమాన్యానికి తెలిపారు. ఏది ఏమైనా అప్పటికి మానవత్వం సాటుకున్న ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ గారి పట్ల అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఈ నగదును తీసుకువచ్చి పోలీస్ బాస్ వద్ద నుంచి కళాశాల యాజమాన్యానికి ఇచ్చినందుకు ఎస్ఐ బి మహేంద్ర పట్ల ప్రజలు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

# జిల్లా సమగ్రాభివృద్ధి కోసమే కూటమి ప్రభుత్వం కృషి





### జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, అక్టోబర్ 30)
జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కూటమి పార్టీ నేతల సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిన ఫలితంగా జిల్లా అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన ఎన్నికల పొత్తు మాత్రమే కాకుండా అభివృద్ధిలో కూడా కలిసి పని చేస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధినాయకులు నరేంద్ర మోడీ, నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం అటు రాష్ట్రంలోనూ ఇటు జిల్లా అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్ కోసం 30 నుండి 70% పారిశ్రామిక రాయితీలు కల్పించేందుకు (తరువాయి 4లో...)

# జిల్లా సమగ్రాభివృద్ధి కోసమే కూటమి ప్రభుత్వం కృషి






కృషి చేస్తామని చెప్పారు. రైల్వే మెయిన్ లైన్ నుండి దొనకొండకు రైలు మార్గం ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని చెప్పారు. దర్శి, యర్రగొండపాలెంకు టిడిపి, జనసేన కూటమి ఎమ్మెల్యేలు లేరని వాటిని కూడా అన్ని నియోజకవర్గాల లాగానే అభివృద్ధి కోసం నిధులు కేటాయింపు కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి కేటాయింపులు జరిగేలా చేస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడి ప్రకాశం జిల్లా వెనకబడిన జిల్లాగా చేర్చడం జరిగింది అన్నారు. వీటితో పాటు వెలుగొండ ప్రాజెక్టును సమగ్రంగా పరిశీలించడం జరిగిందని, కూటమి ప్రభుత్వంలోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని, నెల్లూరు, రాయలసీమ జిల్లాలు కూడా వెలుగొండ నీటిని వినియోగించుకునే విధంగా పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, కనిగిరి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల టీడీపీ ఇన్‌ఛార్జిలు గూడూరు ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి, నగర మేయర్ గంగాడ సుజాత, జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి నాయకులు యోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## పారిశ్రామికరంగంలో జిల్లాను ముందువరుసలో ఉంచేలా చర్యలు తీసుకోవాలి



దరఖాస్తులు ఆమోదించడం జరిగిందన్నారు. నిబంధనల మేరకు లేని ఒక దరఖాస్తును తిప్పివేయడం జరిగిందని, పెండింగ్లో 14దరఖాస్తులు ఉ ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో వున్న 14 ధరఖాస్తుల్లో ఏపీపీసీబీ ఈఈ వద్ద 10 దరఖాస్తులు, ఎపిఐఐసి వద్ద ఒక దరఖాస్తు, ఫ్యాక్టరీ శాఖకు సంబంధించి ఒకటి, గ్రౌండ్ వాటర్ కు సంబంధించి ఒకటి, లీగల్ మెట్రాలాజి వద్ద ఒకటి చొప్పున ఉన్నాయని, పెండింగ్ ఉన్న దరఖాస్తులను గడువు లోపు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకో వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహకాలకు సంబంధించి 399 దరఖాస్తులు రాగా 384 దరఖాస్తులు సిఫారస్సు చేస్తూ 6.95 కోట్ల రూపాయలు ప్రోత్సకాలు అందించేలా సిఫారస్సు చేస్తూ, 15 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పీఎంఈజిపి లక్ష్యాల మేరకు మంజూరు, గ్రౌండింగ్‌కు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద 379 దరఖాస్తులు రాగా 263 దరఖాస్తులు సంబంధిత బ్యాంకులకు పంపగా, 6.03 కోట్ల రూపాయల మార్జిన్ మని తో 181 ధరకాస్తులు బ్యాంకులు మంజూరు చేయడం జరిగిందని, పెండింగ్ లో వున్న దరఖాస్తులను గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎల్.డి.ఎం ను ఆదేశించారు. పి.ఎం విశ్వకర్మ యోజన ప్రోగ్రాం కింద ఇప్పటివరకు జిల్లాలో 59,277 దరఖాస్తులు రాగా స్టేజ్ 1 లో 54,038 దరఖాస్తులు క్లియర్ చేయడం జరిగిందని, స్టేజ్ 2 లో 42,737 దరఖాస్తులు పెండింగ్ లో వున్నాయని, పెండింగ్ లో వున్న దరఖాస్తు లను నిర్ణీత గడువులోపు క్లియర్ చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. దీపావళి పండుగ పురస్కరించుకొని బాణాసంచా తయారీ కేంద్రాల వద్ద, నిల్వ కేంద్రాల వద్ద, బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ వసుంధర, ఉప రవాణా కమీషనర్ సుశీల, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాఘవరెడ్డి, ఎల్‌డిఎం రమేష్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మదన్ మోహన్, ఎపిఎస్ఎఫ్‌సి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్ డిడి విద్యా సాగర్, అగ్నిమాపకశాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల కొట్లాట

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 30)**

కళాశాలలో శ్రద్ధగా చదువుకోవాల్సిన విద్యార్థులు వీధి రౌడీల్లా రహదారిపై కొట్లాటకు దిగారు. ఈ ఘటన మార్కాపురం పట్టణ సమీపంలోని దరిమడుగు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. దరిమడుగు సమీపంలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలు ఏ వన్ గ్లోబల్, జార్జి, ఇందిరా ఇన్స్టిట్యూటివ్ కళాశాలకు చెందిన విద్యార్థుల మధ్య జరిగిన వివాదం కొట్లాటకు దారి తీసింది. మా కాలేజీ జూనియర్లను ఇన్‌సల్ట్ చేస్తారంటూ ఏ వన్, జార్జి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కలిసి ఇందిరా ఇనిస్ట్యూట్ కాలేజీ విద్యార్థులపై దాడి చేశారు. మాపై దాడి చేయడానికి వస్తారా అంటూ ఏ వన్ , జార్జి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ఘర్షణకు దిగిన ఇందిర కాలేజీ విద్యార్థులు. జాతీయ రహదారిపైనే ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేసి విద్యార్థులు సమస్యలను పరిష్కరించారు.



## మంత్రికి స్వాగతం పలికిన సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాత ప్రసాద్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)**

ఒంగోలు టిడిపి పార్టీ ఇంచార్జ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఇన్చార్జి మంత్రిగా ఒంగోలు వచ్చిన సందర్భంగా అభినందనలు తెలుపుతూ సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాత ప్రసాద్ స్వాగతం పలికారు.

## జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)**

చీకటిపై కాంతి, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి. ప్రజలు రాష్ట్రంలో వైసీపీ చీకటి పాలన తరిమేసి ప్రజా పాలనకు నాంది పలికారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఈ దీపావళికి దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ లు అందజేసి మహిళలు ముఖాల్లో చిరునవ్వులు నింపుతున్నాం. ఈ దీపావళి నాడు మీరు వెలిగించే దీపాల వెలుగు, మీకు విజయాన్ని, శాంతిని, సంతోషాన్ని అందించాలని, మీ జీవితానికి మార్గ నిర్దేశం చేయాలని కోరుకుంటూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో వెలుగులు విరజమ్మాలని కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి షాపు ముందు ఇసుక, నీటి సౌకర్యం ఉండాలి

## దీపావళి మందుల షాపులు ఏర్పాటు చేసుకున్న వ్యాపారులు నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### కనిగిరి ఆర్‌డిఓ కేశవ్ వర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎస్‌ఐ వి వేమన





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 30)**

విశ్వనాధపురంలో ఏర్పాటు చేసిన దీపావళి ముందుల షాపులను బుధవారం కనిగిరి ఆర్‌డిఓ కేశవవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎస్‌ఐ వి వేమన పరిశీలించారు. ప్రతి షాపు ముందు ఇసుక, నీటి సౌకర్యం తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీపావళి మందుల దుకాణాల ఏర్పాట్లను ఆర్‌ఐ లక్ష్మీ నరసింహారావు, ఇన్‌ఛార్జి ఆర్‌ఐ కిలారి సుబ్బారావు, వీఆర్వో నారాయణ, తదితరులు పరిశీలించారు.

## ఉచిత గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### తహశీల్దార్ శ్రీనివాస్



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 30)**

ప్రభుత్వం దీపావళి పండుగ నుంచి ప్రవేశ పెడుతున్న ఉచిత వంట గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస్ కోరారు. స్థానిక త్రిపుర ఇండెన్ గ్యాస్ ఏజెన్సీలో బుధవారం వినియోగదారులకు ఉచిత గ్యాస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా దీపం -2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు అందజేస్తారని ఆయన తెలిపారు. దీపావళి నుంచి మార్చి వరకు తొలి సిలెండరును పొందవచ్చని ఈనేపథ్యంలో వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పాత విధానంలో సిలిండర్ బుక్ చేసుకోవచ్చని డెలివరీ అయ్యాక 48 గంటల్లోపు సిలిండర్ కి చెల్లించిన నగదు బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందన్నారు. సాంకేతిక కారణాల వల్ల నగదు జమ కాని యెడల సచివాలయం వద్దకు వెళ్ళి సరి చేయించుకోవాలని లేదా టోల్ ఫ్రీ 1967కి కాల్ చేయాలని సూచించారు. సదస్సులో ఆర్‌ఐ ముకుంద హరి, త్రిపుర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యజమాని ఎంబీ గురవారెడ్డి, మేనేజర్ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గంగసాని



**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 30)**

చీకటిపై వెలుగు చెడిపై మంచి విజయాన్ని ప్రతిక దీపావళి అని చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే దీపావళి పండుగ ప్రజలందరి జీవితంలో సరికొత్త కాంతులు నింపాలని ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ పామూరు మండల ప్రజలకు వైసీపీ నాయకులకు ,కార్యకర్తలకు ముందుగా దీపావళి పండుగ శుభాకాంక్షలు అని పామూరు మండల వైసీపీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి తెలిపారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడి

**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 30)**

చీకటిపై వెలుగు చెడిపై మంచి విజయాన్ని ప్రతిక దీపావళి అని చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే దీపావళి పండుగ ప్రజలందరి జీవితంలో సరికొత్త కాంతులు నింపాలని ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ పామూరు మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ముందుగా దీపావళి పండుగ శుభాకాంక్షలు అని పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

## కనిగిరి ప్రాంత ప్రజలకు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు

### మాజీ రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 30)**

చీకటిపై 'వెలుగు' , చెడుపై 'మంచి' విజయానికి ప్రతీక దీపావళి అని, చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని కోరుకుంటూ ప్రజలకు మాజీ రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన ఎస్‌ఐ కోటయ్య



**(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, అక్టోబర్ 30)**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటం భాగంగా ముందుగా పెదర్లపాడు గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఐ కోటయ్య తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ చట్టం-2013 మేరకు ప్రతిరోజు 100 మంది కంటే ఎక్కువగా జనసంచారం ఉండే వ్యాపార సముదాయాలు వద్ద మరియు రెస్టారెంట్లు, హెూటల్స్, టీ స్టాల్స్ , దేవాలయాల వద్ద, పెట్రోల్ బంకులు, నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు 30 రోజులకు తగ్గకుండా స్టోరేజ్ కెపాసిటీ ఉండేలా ప్రతి ఒక్కరూ ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్, అలాగే వ్యాపార సముదాయానికి వచ్చే మెయిన్ రోడ్డు కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ఇలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఏదైనా అసాంఘిక శక్తుల వలన ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆ ప్రమాదాలు కారణమైన వ్యక్తులను త్వరితగతిన పట్టుకొని చట్ట ప్రకారం శిక్షించడానికి అవకాశం ఉంటుంది. మారిన కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే వ్యాపారస్తులకు మరియు ప్రజలకు కూడా మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 30)**

భారతీయ పండుగలన్నిటిలో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి అందరు జరుపుకొనే పండుగ దీపావళి. చీకట్లను పారద్రోలి వెలుగును తెచ్చేదానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి మరియు భారతీయ సంస్కృతికి ప్రతీకయే దీపావళి పండుగ. బ్రహ్మదేవుని వరంతో దేవతలను భాదిస్తున్న నరకాసురుని ఆశ్వీయుజ కృష్ణపక్ష చతుర్థి నాడు శ్రీకృష్ణభగవానుడు సత్యభామ సమేతుడై వధించి సాదించిన విజయానికి గుర్తుగా ఆ మరుసటి రోజు అమావాస్యనాడు దీపావళి పండుగను ప్రజలు ఆనందంతో జరుపుకొంటారు. ప్రతి ఇంటా వెలుగులతో శ్రీలక్ష్మీదేవి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి, బాణ సంచా ప్రమాదం కనుక సాంప్రదాయ బద్ధమైన వస్తువులతోనే ఈ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, నెల్లూరు జిల్లా ప్రజలకు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## త్రిఘర్షణ షార్ట్ ఫిల్మ్ పోస్టర్ విడుదల



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 30)**

పొదిలిలోని స్థానిక సాయిబాబా మందిరంలో పొదిలి యువ కళాకారులు రూపొందించిన షార్ట్ ఫిల్మ్ త్రిఘర్షణ ప్రచార చిత్రాన్ని డైరెక్టర్ అసిఫ్ అందులో నటించిన నటీ, నటులు, సాంకేతిక నిపు ణులు విడుదల చేశారు. మొదటిగా పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మీడియా సమక్షంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసిఫ్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం 6 గంటలకు ఇన్‌స్పైరింగ్ అసిఫ్ యూట్యూబ్ ఛానెల్ ద్వారా ట్రైలర్ కూడా విడుదల అవుతుందని పూర్తిగా పొదిలి లోని కళాకారులచే రూపొంచిన ఈ త్రిఘర్షణ షార్ట్ ఫిల్మ్ మరికొద్ది రోజులలో విడుదల చేస్తామన్నారు. దానిని ప్రతి ఒక్కరూ చూసి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు మహమ్మద్ రఫీ, రోటి యస్థాన్, మూన్ స్టార్ రఫీ, అశోక్ బండి, సామి రాజా, కిరణ్మయి, మణికంఠ, మధు, జోసెఫ్ కిషోర్, నయీమ్, అమీన్, తదితరులు పాల్గొన్నారు.

## చీకట్లని చీల్చే వెలుగుల పండుగ దీపావళి

### రాష్ట్ర ప్రజలకు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దీపావళి శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 30)
రాష్ట్ర ప్రజలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి అని, ప్రజలందరికీ సంపద, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. అజ్ఞానం, అవినీతి, అరాచకం, అహంకారం అనే చీకట్లని చీల్చే వెలుగుల పండుగ దీపావళి పేర్కొన్నారు.సమాజంలో చెడు ఏ రూపంలో ఉన్న దానిపై విజయం సాధించడమే అసలైన దీపాల పండుగ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూపర్ 6 హామీలు అమలులో భాగంగా ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు రేపటి నుండి ఉచిత సిలిండర్ల పథకం దీపం 2.0 పథకంతో దీపావళి పండుగను మరింత కాంతివంతం కానుందని ప్రజలు సురక్షితంగా, సంతోషంగా పండుగ జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## విష్ణు బాగున్నావా..

## జగన్ మోహన్‌రెడ్డి ఆత్మీయ పలకరింపు..!



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 30)
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ జనరల్ సెక్రెటరీ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి బుధవారం పులివెందులలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి విష్ణు ఎలా ఉన్నావు... బాగున్నావా... అంటూ ఆత్మీయంగా పలకరించారు. జగన్ మోహన్ రెడ్డి ఆత్మీయ పలక రింపుతో కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పులకరించారు.

## బాణాసంచా షాపుల వారు జాగ్రత్తలు పాటించాలి



### ఎస్ఐ టి కిషోర్‌బాబు

(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 30)
బాణాసంచా అమ్మే షాపుల వారు తప్పనిసరిగా నియమ నిబంధన పాటించాలని పట్టణ ఎస్ఐ టి కిషోర్ బాబు షాపుల వారిని ఆదేశించారు. పట్టణంలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి గ్రౌండ్‌ను బుధవారం ఎస్సై టి కిషోర్ బాబు సందర్శించి, షాపుల్లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క షాపులో డ్రమ్ములో వాటర్,ఫైర్ సిలిండర్, ఇసుక తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఫైర్ నియమ,నిబంధనలో పాటించని షాపులపై తగు చర్య తీసుకుంటామని హెచ్చరించారు. బాణాసంచా విక్రయించే ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి

### జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు మాజీ పార్లమెంటు సభ్యులు ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 30)
వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మాజీ పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకలశుభాలు, సిరిసంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజల జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

## జిల్లా రివ్యూ కమిటీ (డిఆర్సి) సమావేశం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 30)
జిల్లా రివ్యూ కమిటీ (డిఆర్సి) సమావేశం నవంబర్ 2వ తేదీన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎండి ఫరూక్ అధ్యక్షతన జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పొదలకూరు రోడ్డులో గల జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 2వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటలకు ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన జరిగే సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. కనుక ఈ సమావేశానికి వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

# మంత్రి గొట్టిపాటి ఇలాకాలో మాదిగ రైతు బలవన్ మరణానికి కారకులైన దేశం దుండగులను అరెస్టు చేయాలి

### చింతల శ్రీను కుటుంబాన్ని హెూం మంత్రి అనిత పరమర్శించాలి

### శ్రీను కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

### విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్రరావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి ఇలాకాలో మాదిగ రైతు బలవన్ మరనానికి కారకులైన తెలుగుదేశం దుండగులను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. అలాగే హెూమ్ మంత్రి అనిత కూడా తెలుగు దేశం నాయకుల దాష్టీకానికి బలైన మాదిగ రైతు చింతల శ్రీను కుటుంబాన్ని పరామర్శించాలన్నారు. బల్లికురవ మండలం చిన్న జమ్ములమడక గ్రామానికి చెందిన చింతల శ్రీను కి వారసత్వముగా వచ్చిన నాలుగు ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన మన్నేపల్లి వెంకటేశ్వర్లు ముఠా ఆన్లైన్లో పేర్లు మార్చి ఆక్రమించారన్నారు. తన భూమి ఆక్రమణపై చింతల శ్రీను అనేక సంవత్సరములుగా బల్లికురవ తహసిల్దారు బాపట్ల కలెక్టరేట్ చుట్టూ తిరిగాడన్నారు. ఆక్రమణదారుల్ని హక్కు పత్రాలు తేవాలని అధికారులు ఆదేశించిన అగ్రకుల ఆక్రమణదారులు తేలేకపోయారన్నారు. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత హఠాత్తుగా ఆ భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు ఆర్డీవో ముందు చూపెట్టారన్నారు. దానికి తోడు బల్లికురవ పోలీస్ సిబ్బంది కూడా చింతల శ్రీను ని అనేకసార్లు పోలీస్ స్టేషన్కు పిలిపించి భూమి వైపుకు వెళితే కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరించారన్నారు. ఒకవైపు అగ్రకుల ఆక్రమణదారులు మరోవైపు పోలీసుల బెదిరింపులకు భయపడి చింతల శ్రీను అద్దంకిలోని తన బంధువుల ఇంటికి చేరుకున్నాడు. అయినప్పటికీ తెలుగుదేశం ఆక్రమణదారులు పోలీస్ వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఈనెల 21వ తేదీన చింతల శ్రీను అద్దంకిలో తన మరణానికి కారకులంటూ మందూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ బాబు, మన్నేపల్లి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి మారుతీ రావు, కనపర్తి అర్జున్, ముట్లూరి అంజయ్య, పరిమి సుబ్బారావు పేర్లు చెప్పి తన మరణానికి వీళ్లే కారణమని సెల్ఫీ వీడియో తీసుకొని పురుగు మందు తాగాడన్నారు. అంతటా హుటాహుటిన చింతల శ్రీనును అద్దంకిలోని గొట్టిపాటి హాస్పటల్లో చేర్పించారన్నారు. పోలీస్ కేసు పెట్టనంటేనే హాస్పిటల్ లో ట్రీట్మెంట్ ఇస్తానని డాక్టర్ గొట్టిపాటి సత్యనారాయణ బాధితున్ని బెదిరించాడన్నారు. ప్రాణాన్ని రక్షించు కోవాలనే కోరికతో పోలీస్ కేసు పెట్టకుండానే గొట్టిపాటి హాస్పటల్లో నాలుగు రోజులు చింతల శ్రీను చికిత్స పొందాడు 1,50,000 బిల్లు వసూలు చేసిన డాక్టర్ గొట్టిపాటి చింతల శ్రీను ఆరోగ్యం క్షమించడంతో ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కు పంపించాడన్నారు.

చింతల శ్రీను మాట్లాడలేని స్థితిలో అతని కొడుకు ఒంగోలు రిమ్స్ లో అవుట్ పోస్ట్ పోలీసులకు స్టేట్మెంట్ ఇచ్చాడన్నారు. దాని ప్రకారం అద్దంకి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 327/24 %దీఛీ% 108 ఎస్సీ ఎస్టీ కేసుగా నమోదయింది అన్నారు.

చింతల శ్రీను అనే మాదిగ రైతు బలవన్ మరణానికి కారకులైన సెల్ఫీ వీడియోలు చెప్పినప్పటికీ మందూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ బాబు పేర్లు ఎఫ్ఐఆర్లో పోలీసు వారు చేర్చలేదు చీరాల ఇన్చార్జి డిఎస్పి నాయక్ ఒంగోలు వచ్చి ఒంగోలు రిమ్స్ వద్ద చింతల శ్రీను బంధువుల దగ్గర స్టేట్మెంట్ కూడా తీసుకున్నాడు అన్నారు. భూ ఆక్రమణలు సహించం కక్ష పూరిత రాజకీయాలు చేయమంటున్న చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇలాకాలో జరిగిన ఆన్లైన్ భూ ఆక్రమణ రికార్డు మార్పిడితొ చింతల శ్రీను బలవన్మరణానికి కారకులైన తెలుగుదేశం అగ్రకుల దుండగులను అరెస్టు చేయాలి వారి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్రేషియా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు,కాకుమాను రవి, పులి వికాస్, తదితరులు పాల్గొన్నారు.

## చీకట్లను చెరిపేసే దీపావళి అందరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలి

### జిల్లా ప్రజలు, పోలీస్ సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు

### లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయించే వారిపై చట్ట ప్రకారం చర్యలు

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)
చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్ట శక్తులపై దైవ శక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండగ దీపావళిని పండుగను జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని, చీకట్లను చెరిపేసే దీపావళి అందరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలని, ప్రజలందరి సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఓ ప్రకటనలో ఆకాక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరూ సురక్షితంగా ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. అవి నాణ్యమైన, కాలుష్యరహిత టపాసులు కాల్చాలి. పిల్లలు టాపాసులు కాల్చేటప్పుడు తప్పకుండా పెద్దల పర్యవేక్షణ ఉండాలన్నారు. మతాబులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని, సిల్క్ వస్త్రాలు ధరించరాదు. పటాకులను కాల్చేటప్పుడు వాటిని ముఖం, చేతులకు దూరంగా ఉండాలన్నారు. బాణాసంచా కాల్చే ప్రదేశం చుట్టూ నీరు, ఇసుక ఇతర అగ్నిమాపక సామాగ్రి అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. పాత లేదా దెబ్బతిన్న/సగం కాలిన టపాసులను మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయడం, ముట్టుకోవడం ప్రమాదకరం. దయచేసి అలా చేయకండన్నారు. గాజు సీసాలు, రేకు డబ్బాల్లో బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదన్నారు. హాస్పిటల్ వద్ద బాణాసంచా కాల్చరాదు, ప్రజలకు, రోడ్డు వెంబడి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా టపాసులు కాల్చుకోవాలన్నారు. పటాకులు కాల్చే ప్రదేశంలో ఇంధనం, వాయు గ్యాస్ సిలిండర్లు ఉండకుండా చూసుకోవాలన్నారు. పటాకులు కాల్చిన తర్వాత వెంటనే నీటితో ఆర్పివేయాలన్నారు. జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయ దుకాణాలు తప్పక లైసెన్సు కల్గి ఉండి ప్రభుత్వ నిబంధలనకు లోబడి బాణసంచా అమ్మాలని, షాపుల వద్ద అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, లైసెన్సులు లేకుండా ఎవరైనా టపాసులు తయారుచేసిన, నిల్వ చేసినా, అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101, పోలీస్ డయల్ 100, 112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లకు తెలియచేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీసులకు తెలియ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## సోమశిల నుండి నారుమళ్లకు సాగునీరు విడుదల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 30)
జిల్లాలోని రైతులు నారుమళ్ళు వేయుటకు గాను సోమశిల నుండి బుధవారం నీటిని విడుదల చేయడం జరిగిందని సోమశిల ఎస్ ఇ వెంకటరమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సోమశిల లో నీటి లభ్యత పుష్కలంగా ఉన్న దృష్ట్యా నీటిని విడుదల చేయడం జరిగిందని,మొదటి రోజున 2100 క్యూసెక్కులు విడుదల చేశామన్నారు.రైతులు తగు జాగ్రత్తలు పాటించి సాగునీరు వాడుకుని పంటలను పండించు కోవాలని కోరారు.జిల్లాలో 5 లక్షల 51 వేల ఎకరాలు ఆయ కట్టుకు ఈ సీజన్ లో నీరు అవసరం వుందన్నారు. పెన్నా డెల్టా కింద 2,47,000 ఎకరాలు ,కనుపూరు కాల్వ కింద 66,000 ఎకరాలు ,కావలి కాల్వ కింద 1,24,000 ఎకరాలు ,నార్త్ ఫీడర్ ఛానల్ కింద 72000 ఎకరాలు ,సౌత్ ఫీడర్ కెనాల్ కింద 42,000 ఎకరాలు ఆయకట్టు సాగుకు నీరు అవసరం వుందని ఎస్ఈ నాయక్ తెలిపారు. కనిగిరి, కనుపూరు, కావలి కాలువలకు ఈనెల 30వ తేదీ నుండి వచ్చేనెల 20 వ తేదీ వరకు రోజుకు 500 క్యూసెక్కులు , సర్వేపల్లి కాలువకు 20వ తేదీ వరకు 600 క్యూసెక్కులు చొప్పున నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. జీకే ఎన్ కాలువకు తేదీ నవంబర్ 5 నుండి 19వ తేదీ వరకు 500 క్యూసెక్కులు, సౌత్ ఫీడర్ ఛానల్ కు 5 నుండి 19 తేది వరకు 300 క్యూసెక్కులు చొప్పున విడుదల చేయడం జరుగు తుందని తెలిపారు. సోమశిల రిజర్వాయర్ కింద పెన్నా డెల్టా, సోమశిల సిస్టంలో కె ఆర్ లెఫ్ట్ కెనాల్ కు 120క్యూసెక్కులు, మనుబోలు సిస్టం ట్యాంక్ స్లుయిస్ ద్వారా 200 క్యూసెక్కులు,1ఎస్టీ బ్రాంచ్ కెనాల్కు 75 క్యూసెక్కు లు, ఎస్ ఎస్ జి కెనాల్స్ 2ఏ, 2బి, 3, 4, 5, 5ఏ, 6, 7, 8 ఏ తదితర వాటికి 950 క్యూసెక్కులు, చెన్నై త్రాగునీటి అవసరాలకు 950 క్యూసెక్కులు, తిరుపతి శ్రీకాళహస్తి ఏర్పేడు ఇతర పట్నాలకు 100 క్యూసెక్కుల చొప్పున ఈనెల 30 వ తేదీ నుండి వచ్చే నెల 13వ తేదీ వరకు కండలేరు నుండి నీరు విడుదల చేయడం జరుగుతుందని ఎస్ ఈ వెంకటరమణారెడ్డి తెలిపారు.

## బీజేపీలో కష్టపడిన వ్యక్తులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

### సమన్వయ కమిటీలో ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)
ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కార్యాలయంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన ఎన్డీయే కూటమి పార్టీలైన బిజెపి, టిడిపి, జనసేనల సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ కూటమి పార్టీల నేతలు సమావేశం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 5 సంవత్సరాలు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నాశనమైనాయని, ఒక అరాచక, అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి అనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ చొరవతో మూడు పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడి విజయ దుందుభి మ్రోగించాయన్నారు. ఇదే స్ఫూర్తితో కూటమిలోని మూడు పార్టీలను సమన్వయం చేయవలసిన గురుతర బాధ్యత స్థానిక ఎంఎల్ఏల మీదే ఉన్నదన్నారు. గత ఎన్నికలలో గెలుపొందిన ఎమ్మెల్యేలు, బిజెపి పార్టీకి సంబంధించిన అసెంబ్లీ కన్వీనర్‌లను కలుపుకొని పోవాలన్నారు. కారణమేమనగా మీ గెలుపు కోసం మా బిజెపి పార్టీ కార్యకర్తలు రాత్రనక పగలనక అహర్నిశలు పని చేయబట్టే ఈ విజయం సాధ్యమైందని, గతంలో లాగా ఆ బిజెపికి ఇక్కడ ఏమి బలముందిలే అనే ఆలోచనను మానుకోవాలని, బిజెపి జాతీయ పార్టీ అని మా ఆలోచన అంతా దేశం కోసమేనని మూడు సార్లు వరుసగా నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయ్యారంటే దానికి కారణం కార్యకర్తలే అని తెలిపారు. ఒంగోలు పార్లమెంటులో పార్టీ కార్యకర్తలకు రేషన్ షాపులు, కొందరు కార్యకర్తలకు ఎంఎల్ఏల పరిధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నామినేటెడ్ పదవులు కష్ట పడిన వారిని గుర్తించి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వచ్చే సమావేశంలో మూడు పార్టీల మధ్య తేడా రాకుండా అందరినీ కలుపుకొని పోవాలని కోరారు. తదుపరి టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మంత్రులతో, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు.

## మార్కాపురంలో కొండచిలువ కలకలం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 30)
మార్కాపురంలోని జార్జి ఫార్మసీ కళాశాలలో కొండచిలువ కలకలం రేపింది. తెల్లవారుజామున కళాశాల కాంపౌండ్ వాల్ వద్ద కొండచిలువ ఉండడాన్ని కళాశాల సిబ్బంది గమనించారు. దీంతో వెంటనే ఫారెస్ట్ స్నేక్ క్యాచర్ నిరంజన్కు సమాచారం ఇవ్వడంతో ఆయన అక్కడికి చేరుకున్నారు. ఇలాంటి సర్పాలు ప్రజలకు ఎలాంటి హాని కలిగించవని వాటిని చంపకుండా తమకు సమాచారం ఇవ్వాలని నిరంజన్ కోరారు.



## సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో నేత్ర వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 30)
మండల కేంద్రమైన ఉలవపాడు సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు బుధవారం ఒంగోలు మోడరన్ ఐ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులకు తెలియపరచడం జరిగింది. కంటి చూపు మెరుగుపడటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మోడరన్ ఐ కేర్ హాస్పిటల్ వారు విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ కరస్పాండెంట్ కేవీ వర్గీస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇబ్బంది కలిగించకుండా సహకరించాలి

## గ్యాస్ పంపిణీదారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)**

జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పొందే విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాల సహకరించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా గ్యాస్ పంపిణీ దారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో కలసి వివిధ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకం కింద అర్హులైన పేద కుటుంబాల వారికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందచేయుటకు ఈనెల 31వ తేదీ నుండి శ్రీకారం చుట్టనుందన్నారు. జిల్లాలో మొత్తం 49 గ్యాస్ ఏజెన్సీ లు ఉండగా 6,82,437 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఈ పథకం కింద ఎల్పిజి కనెక్షన్, ఆధార్ నంబరు, బియ్యపు కార్డు, ఆధార్ నెంబర్తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబరు కలిగి ఉన్నవారు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులన్నారు. ఈ పథకం దీపావళి పండుగ పురస్కరించుకొని ఈ నెల 31వ తేదీ నుండి ప్రారంభమవుతుందన్నారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందగోరు లబ్ధిదారులు వారి గ్యాస్ ఏజెన్సీ నందు గ్యాస్ కోసం బుకింగ్ చేసుకుని గ్యాస్ ధరను గ్యాస్ ఏజెన్సీ వారికి పూర్తిగా మొదట చెల్లించవలసి ఉంటుందని, ఆ తరువాత అర్హులైన లబ్ధిదారులకు వారు గ్యాస్ ఏజెన్సీ



వారికి చెల్లించిన పైకం మొత్తము తిరిగి 2 రోజులలో వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా డిబిటి పద్ధతిలో జమ చేయబడుతుందన్నారు. ఈ పథకం కింద మొదటి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందగోరు లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ నుండి వచ్చే 2025 సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు వారి గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. ఆ విధంగా వారికి గ్యాస్ బుకింగ్ చేసుకోవడానికి 5 నెలలపాటు సమయం ఉంటుందన్నారు. మొదటి ఉచిత సిలిండర్ను బుకింగ్ చేసిన 24 నుండి 48 గంటల్లో లబ్ధిదారులకు సరఫరా చేయవలసి ఉంటుందన్నారు. గ్యాస్ ఏజెన్సీ ల వద్దకు లబ్ధిదారులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అక్కడ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ బుకింగ్ కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంయమనం పాటించాలని, 5 నెలల సమయం ఉంటుందని



వివరించాలన్నారు. ప్రతి రోజు ఎంతమంది గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేసుకున్నారో వారి వివరాలను రోజువారి నివేదికలో పొందుపరిచి పంపాలన్నారు. ఈ పథకంపై ఏమైనా అభ్యంతరాలు గాని,సూచనలు గాని, సమస్యలు గానీ ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేసి తెలపవచ్చన్నారు. పేద ప్రజలకు ఆర్థికంగా మేలు చేకూర్చే ఉద్దేశంతో చేపట్టిన ఈ పథకమును లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హత ఉన్న లబ్దిదారుల్లో ఇంకా ఈకేవైసి చేసుకోనని వారుంటే వెంటనే ఈకేవైసి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మశ్రీ, ఐఓసిఎల్ నోడల్ అధికారి భాస్కర్రావు, ఐఓసీ, హెచ్పీసీఎల్, బీపీసీఎల్, గ్యాస్ ఏజెన్సీ వారు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ అవసరమైన వారు ఇండియన్ రెడ్ క్రాస్ సేవలను అందుకోండి

### సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 30)**

కంభం మండలంలోని నాగులవరం గ్రామంలో మహిళకు అవసరమైన ఆక్సిజన్ కాన్సిట్ర్యూషన్ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మార్కాపురం సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అవసరానికి ఉపయోగించుకునే విధంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ఆక్సిజన్ ను డబ్బులు వెచ్చించి కొననవసరం లేకుండా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మార్కాపురం సబ్ బ్రాంచ్ నందు ఆక్సిజన్ మిషన్స్ ను అందుబాటులో ఉంచిందని, అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకొని ఇంటి వద్దనే ఆక్సిజన్ ఉపయోగించుకోవాలనే వారికి డబ్బులు పెట్టి కొననవసరం లేకుండా ఇండియన్ రెడ్ క్రాస్ ఆక్సిజన్ మిషన్ను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవాపదంలో ముందుకు దూసుకెళుతుందని, ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

## యువత ప్రగతి, ఉపాధి అవకాశాలకు స్కిల్ సెన్సస్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న నైపుణ్య గణన సర్వే (స్కిల్ సెన్సస్ సర్వే) యాప్, వెబ్ సైట్ కు సంబంధించి సర్వే ఏవిధంగా నిర్వహించాలో తెలియజేసే శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలు కలెక్టర్ ఆఫీస్లోని పి.జి.ఆర్.ఎస్ మీకోసం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని ప్రతి ఒక్క మండలం నుంచి ఇద్దరూ జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఇద్దరు ట్రైనింగ్ ఇవ్వబడిన అధికారులు మాస్టర్ ట్రైనర్లుగా ఆయా మండలాల్లో ఉన్న సచివాలయ సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిరంజీవి , హాజరై, యువతీ, యువకులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. యువత యొక్క ప్రగతి , ఉపాధి అవకాశాల కోసం ఈ స్కిల్ సెన్సస్ కీలకమైనదని పేర్కొన్నారు. డీపీవో జి.వెంకట నాయుడు, మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల యువత కూడా మంచి అవకాశాలను పొందవచ్చని అన్నారు. డీఎల్డీవో ఉషారాణి మాట్లాడుతూ డిఎల్డిఓ ,జిఎస్డబ్ల్యుఎస్, గ్రామీణాభివృద్ధి, నైపుణ్యాల కలయికతో గ్రామీణ యువతకు సుస్థిర ఉపాధి సృష్టించవచ్చని అభిప్రాయపడ్డారు. రవి కుమార్, డిప్యూటీ డైరెక్టర్,అనిమల్ హస్బెండరీ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ సెన్సస్ ద్వారా యువతకు అందుబాటులో ఉన్న నైపుణ్యాలను గుర్తించేందుకు సహకరించడం జరుగుతుందన్నారు. ఈ స్కిల్స్ సెన్సేస్ యాప్ శిక్షణ కార్యక్రమం భరద్వాజ , డీఈవో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, జె రవితేజ యాదవ్, డీఎస్డీవో ఏపీఎస్ఎస్డీసీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.అరుణ్ శంకర్, మాస్టర్ ట్రైనర్, స్కిల్ సెన్సెస్ సర్వే యాప్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, నేషనల్ అకాడమీ ఆఫ్ కంస్ట్రక్షన్ సిబ్బంది, సీడాప్ సిబ్బంది, జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## రవీంద్రభారతి స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్ఛార్జి, అక్టోబర్ 30)**

సూళ్లూరుపేట పట్టణంలోని రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీపావళి శుభాకాంక్షలు అందరికీ తెలియజేసారు. పాఠశాల మొత్తం దీపాలంకరణ తో నింపారు. క్రొవ్వు వొత్తులను దేవునియెదుట ఎలిగించి పూజలు అభిషేకాలు నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు యంతో ఆనందోత్సాహాల నడుమ పండుగ వాతావరణం లో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల జోనల్ ఇంచార్జ్ శ్రీహరి, డీన్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం ముఖ్యంగా ఆచారాలు, సంస్కృతులు, పద్ధతులు కలగలిసిన దేశమని, హిందువులు జరుపుకునే పండుగలలో దీపావళి ఎంతో ప్రత్యేకమైన పండుగగా చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళిని జరుపుకుంటారని తెలిపారు. దీపావళి అంటే ఉత్సవాలు, దీపావళి అలంకరణ, టపాకాయల కొనుగోళ్లు, పూజలు, ప్రార్థనలు భారతీయ సంస్కృతి ఉట్టి పడే విధంగా అందరూ కలసి దీపాలతో తమ ఇళ్లకు అలంకరించి ఒక కొత్త కాంతిని వెదజల్లుతారని ఉపాధ్యాయులు ముందస్తు దీపావళి సందర్భంగా విద్యార్థులకు హితబోధ చేసారు. శ్రీ లక్ష్మీ దేవి వైభవ అలంకరణతో శ్రీ లక్ష్మీ అమ్మవారికి అంగరంగ వైభవంగా రవీంద్ర భారతి స్కూల్ నందు యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపల్ పూజ, ఏవో వెంకటేష్ ఉపాధ్యాయులు, పిల్లలతో పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. దీపావళి సందర్భంగా ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి దీపాలను వెలిగించి కాకరవత్తులతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## పూలతోటలో సివిల్ రైట్స్ డే పలు అధికారులు గైర్హాజరు

**(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, అక్టోబర్ 30)**



దొరవారిసత్రం మండల పరిధిలోని పూలతోట దళిత వాడలో బుధవారం తహసిల్దార్ పి శైలకుమారి ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ఏమేమి సమస్యలు మీకు ఉన్నాయని గ్రామస్తులను అడగగా మాకు ఎన్నో సంవత్సరాలుగా స్మశాన వాటిక లేదని గ్రామంలో ఉన్న గిరిజనులు తెలియజేశారు . ఈ సమస్యను మంగళవారం స్థలమును పరిశీలించి సర్వే చేపించి మీకు త్వరలో సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలియజేశారు మీకు ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా మీ సమస్యలను మా దృష్టికి తీసుకొని వచ్చిన ఎడల మీ సమస్యలను పరిష్కరించి తగు న్యాయము చేస్తామని తహసిల్దార్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి సుదీర్, విఆర్ఓ సుబ్రమణ్యం, ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత, పూలతోట పంచాయతీలో వున్న అంగన్వాడీ కార్యకర్తలు సురేఖ, సుహాసిని, రత్నమ్మ, వజ్రమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎంతో కాలం నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంటే ఈ సివిల్ రైట్స్ డేకు కొన్ని శాఖలు మెడికల్ అండ్ హెల్త్, విద్యుత్శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఇంకా కొన్ని శాఖల వారు పాల్గొనలేదని గ్రామస్తులు తెలియజేశారు. ఇక ముందు జరగబోయే సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు అవతారా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పర్యావరణహిత దీపావళిని జరుపుకోండి

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 30)**

దీపావళి పండుగను ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు పూర్తిగా ఆస్వాదించేందుకు పర్యావరణహితంగా జరుపుకోవాలని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి కోరారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో చీకట్లు తొలగించి వెలుగులు నింపాలని, అందరికి లక్ష్మి కటాక్షం కలగాలని ఆకాంక్షించారు. నరకాసురుడి పీడను శక్తి స్వరూపిణి సత్యభామ వధించి లోకానికి ఆనంద వెలుగులు నింపిన స్త్రీ శక్తికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. సంప్రదాయబద్ధంగా దీపాలను వెలిగించి, పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, ప్రమాద రహిత, ఆరోగ్యవంతమైన దీపావళని జరుపుకోవాలని కోరారు.

## దీపం2 పథకంతో అర్హులైన గ్యాస్ కనెక్షన్లకు లబ్ధి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)**

జిల్లాలో దీపం-2 పథకం ద్వారా అర్హులైన గ్యాస్ కనెక్షన్లకు లబ్ధి చేకూరనుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ ఒంగోలు నగరంలోని రాంనగర్ లో గల ద్వారకామయి గ్యాస్ ఏజెన్సీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పొందే విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాల సహకరించాలని గ్యాస్ పంపిణీ దారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు "దీపావళి" శుభాకాంక్షలు

### మాజీమంత్రి శిద్దా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)**

రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. చీకటిని పారద్రోలి వెలుగులు అందించే దీపావళి. కష్టనష్టాలను అధిగమించి అందరిలో ఆనందం నింపే పండుగ దీపావళి అని, ప్రతి లోగిలిలో ఈ దీపావళి పండుగ వెలుగు కాంతులు నింపాలని, మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని, మీ అందరి జీవితాలలో ఉజ్వల వెలుగులు వుండాలని ఆకాంక్షిస్తు అందరికి దీపావళికి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## 2న మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి కార్యక్రమాలు



**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 30)**

దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని నవంబర్ 2వ తేదీ నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఉదయం 10 గంటల నుండి జయంతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, మేకపాటి అభిమానులు జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## మంత్రి ఆనంకు వల్లూరమ్మ ఆలయ ప్రసాదం అందజేత



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)**

జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇంచార్జ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి ఒంగోలు వచ్చిన క్రమంలో వల్లూరమ్మ దేవస్థాన ఈఓ బి రమేష్ స్వాగతం పలికారు. అనంతరం వల్లూరమ్మ తల్లి ప్రసాదాన్ని మంత్రికి అందజేశారు. ఆయనతోపాటు వివిధ ఆలయాల నుంచి వచ్చిన ఈవోలు, పూజారులు, తదితరులు ఉన్నారు.



## వెలుగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తయితే అభివృద్ధి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)
ప్రకాశం జిల్లా ఎన్డీఏ సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో తాగు, సాగు నీటికి సంబంధించిన జలజీవన్ నిధులు, ఎన్ఆర్ఈజీసీ నిధులు, రైల్వే ప్రాజెక్టుల, జాతీయ రహదారుల, రాజధాని అభివృద్ధికి సంబందించిన నిధులు మనం త్వరితగతిన విడుదల చేయించుకుంటే మన రాష్ట్రంతో పాటు మన జిల్లాలో ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టు, రైతుల జీవనాడి అయిన "వెలుగొండ ప్రాజెక్టు" త్వరిత గతిన పూర్తి అవుతందని, తద్వారా అభివృద్ధి సాధించవచ్చన్నారు.

## దీపావళి పండుగ శుభాకాంక్షలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 30)
ఈ దీపావళి పండుగ నుండి ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగిపోయి వెలుగులు నిండాలని, టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు వహించాలని, దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ 139 బిసి కులాల జేఏసి చైర్మన్ మిరియం శ్రీనివాసులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీడీవోను కలిసిన టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 30)
మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులును బుధవారం వారి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, డిఅర్‌సిసియు మెంబర్ అర్‌కెజి నరసింహం, టిడిపి నాయకులు మట్టం వెంకటేశ్వర్లు, నాసర్‌రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.


### పూతలపట్టు - నాయుడుపేట హైవేపై ప్రమాదం వ్యక్తి అక్కడికక్కడే మృతి



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 30)
ఐచర్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి పాతకాలవ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. చంద్రగిరి మండలం అరిగినవారిపల్లికి చెందిన లక్ష్మీనారాయణ వ్యక్తిగత పనులపై బైక్ పై తిరుపతికి బయలుదేరాడు. పాత కాల్వ వద్ద ఎదురుగా వస్తున్న ఐచర్ వాహనం బైక్ ని ఢీకొనడంతో లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

## ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి

### మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 30)
ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా కందుకూరు నియోజకవర్గ ప్రజల అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగ ఆనందాల మధ్య జరుపుకోవాలని కోరారు.

## ఎన్టీఆర్ ముందుచూపుతో తెలుగు గంగ ప్రాజెక్ట్

### దీపావళి కానుక ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి, అక్టోబర్ 30)
కండలేరు జాలాలు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు జిల్లాల ప్రజలకు తాగు, సాగునీటి అవసరాలకు ఉపయోగపడుతాయని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ అన్నారు. రాపూరు మండలంలోని కండలేరు జలాశయం టు- బి మెయిన్ కెనాల్ చెర్లోపల్లి గ్రామ పరిధిలో ఉన్న తెలుగు గంగ కాలువ నుండి ఆయన నీటిని విడుదల చేశారు. రాపూరు మండలంలోని కండలేరు జలాశయం టు-బి మెయిన్ కెనాల్ చెర్లోపల్లి గ్రామ పరిధిలో ఉన్న తెలుగు గంగ కాలువ నుంచి సైదాపురం,గూడూరు మండలాల కింద ఉన్న ఆయుకట్టు, చెరువులకు వ్యవసాయ నీరు అందించేందుకు 50 క్యూసెక్కుల నీటిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. అంతకు ముందు ఆయనను నాయకులు, అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ మాట్లాడుతూ.. ఆనాడు ఎన్టీఆర్ ముందు చూపుతో తెలుగు గంగ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ తెలుగు గంగ నీరు.. మన రాష్ట్రంతో పాటు తమిళనాడు రాష్ట్రంలోని పలు జిల్లాల ప్రజల అవసరాలు తీరుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ పదకాన్ని ప్రారంభిస్తోందని, ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## సంఘంలో చేరండి... సంఘటితంగా ఉద్యమించండి

### మండల ఆటో వర్కర్స్ యూనియన్

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 30)
మండల కేంద్రమైన ఉలవపాడు రైల్వే రోడ్ లో ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షులు ఏ రాజారామ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్ ను ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పడం సరికాదన్నారు. ఈపాటికే డిగ్రీలు పీజీలు చదువుకున్న నిరుద్యోగ యువత ఉపాధి లేక ఆటో రంగంలోకి వచ్చారని పేర్కొన్నారు. వారికి వచ్చే సంపాదనంతా ఆటో యజమానులకు కిస్తీలు కట్టడానికే సరిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిట్నెస్ టెస్ట్ లను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పటం వలన అదనంగా ఆర్థిక భారం ఆటో కార్మికుల పైన పడుతుందని పేర్కొన్నారు. వెంటనే ఉపసంహరించాలని కోరారు. పాత పద్ధతిలోనే ఫిట్నె స్ సర్టిఫికెట్లను యివ్వాలని కోరారు. ఉలవపాడు మండలంలోని ఆటో కార్మికులంతా సిఐటియు యూనియన్ లో చేరి సంఘటితం కావాలని, తద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అనంతరం 2024 సంవత్సరం సభ్యత్వ క్యాంపియన్ ను ప్రారంభించారు. కార్మికులందరూ సంఘటితంగా తమ సమస్యలపై పోరాటం చేయాలనికోరారు.అందుకోసం యూనియన్ లో సభ్యత్వం తీసుకోవడం ప్రాథమిక కర్తవ్యం అన్నారు. ఈ సమావేశంలో సిఐటియూ ఉలవపాడు మండల నాయకులు ఎస్ డి జహీర్, డి. కోటేశ్వరరావు తోపాటు ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్. కే. సుల్తాన్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, సహాయ కార్యదర్శి సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో సురక్షిత మంచినీటి ట్యాంకు ప్రారంభోత్సవం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 30)
మండలంలోని కలనూతల గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బంది పడుతున్న విషయం ఎస్సీ కాలనీ పెద్దలు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ దృష్టికి తీసుకురాగా సొసైటీ డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్ తాగునీటి బోర్ ను ఏర్పాటు చేసి వాటర్ ట్యాంక్ కట్టించడం జరిగింది. ఈ సురక్షిత మంచినీటి బోర్ వేసేందుకు సహకరించిన విదేశీ దాత అమెరికా దేశం నుంచి విచ్చేసిన స్కాట్ కామ్ పెన్, పెద్దారవీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్ జాన్ సుందరమ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవ అనంతరం కలనూతల గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గా మార్కాపురం , డాక్టర్ జి.నారాయణ రావు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ హైదరాబాద్ నుంచి విచ్చేసి 110 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. తదుపరి రోగులందరికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాబర్ట్ ఎ జోసఫ్ హైదరాబాద్, జె.ఎల్ యమ్ సొసైటీ ట్రెజరర్ సునీతా రూత్ బెన్ని, కో ఆర్డినేటర్ యమ్ యస్ విజయ్ కుమార్, సూపర్వైజర్స్ సింగా ఏసన్న, బుట్టి దిలీప్ కుమార్, భూతపాటి సాల్మన్, తిమ్మిరి బానుచందర్, మాచర్ల కొటేశ్వరావు, కాలనీ పెద్దలు కటికల సాల్మన్, చిలక యోసేపు, చిలక పోలయ్య, కటికల సామేలు, యద్దనపూడి ఆంబ్రోస్, కటికల దావీదు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## మద్యం ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలి

### మద్యం షాపుల లైసెన్సీల సమావేశంలో

### జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ షేక్ ఖాజా మొహుద్దీన్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 30)
మద్యం ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ షేక్ ఖాజా మొహుద్దీన్ అన్నారు. ఒంగోలు పీఈ నోడల్ డిప్యూటీ కమిషనర్ కె హేమంత్ నాగరాజు, జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఎస్‌కే ఖాజా మోహుద్దీన్ పొదిలి ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం బెల్టు షాపులు లేకుండా చూడాలని, నాటు సారా తయారీ స్టేషన్ పరిధిలో లేకుండా చూడాలని, ఎన్‌డీపీఎల్ మద్యం స్టేషన్ పరిధిలో ఎక్కడా లేకుండా చూడాలని తీసుకోవలసిన చర్యల గురించి తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సూపరింటెండెంట్ మద్యం షాపుల లైసెన్సీలతో సమావేశం నిర్వహించారు. బెల్టు షాపులు గనుక ఎవరైనా నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేసి వారి లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పొదిలి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మద్యం షాపుల లైసెన్సీలు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి అరుణ కుమారి, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ వి సైమన్, సిబ్బంది పాల్గొన్నారు.





## జాబ్ మేళాలో జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 30)
మండల కేంద్రమైన ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దర్శినందు అక్టోబర్ 29వ తేదీ మంగళవారం నిర్వహించబడిన జాబ్ మేళాలో పాల్గొనగా అందులో 14 మంది వివిధ కంపెనీలలో ఎంపికైనారు. ఐసన్ ఎక్స్పీరియన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై కంపెనీ నెలకు రూపాయలు 15 వేలకు 11 మందిని ఎంపిక చేసినారు. అరోరా ఫార్మా కార్పొరేషన్, హైదరాబాద్ నెలకు రూపాయలు 25 వేలకు ముగ్గురిని ఎంపిక చేసినారు. ఎంపిక కాబడిన విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎల్ సుధారాణి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి సాయి సురేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



(షణ్ముఖ వెలుగు, కొండపి, అక్టోబర్ 30)
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపి నియోజకవర్గ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ దీపావళి అన్నారు. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా ఎన్నికల ముందు ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ 6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకంతో ఈ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. తెలుగింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం ముఖ్యోద్దేశ్యమన్నారు. అర్హులైన ఆడబిడ్డలు ఇప్పటికే 'దీపం 2.0' పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇది సంతోషం కలిగించే విషయం. ఈ ఆనంద దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పెద్ద యాచవరం, పెద్ద నాగులవరంలో పొలం పిలుస్తోంది

### కంది పంటలో సస్యరక్షణ చర్యల పై ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు రైతులకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, అక్టోబర్ 30)
బుధవారం పెద్ద యాచవరం, పెద్ద నాగులవరం గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కంది పొలంను రైతులతో కలిసి పరిశీలించిన ఆయన కంది పంటలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. తదనంతరం సమావేశంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి వివరిస్తూ, శనగ, మినుము, మొక్కజొన్న, జొన్న పంటలకు డిసెంబర్ 15 లోపు, వరికి డిసెంబర్ 31 లోపు బీమా రైతులు చెల్లిచాలని, తద్వారా పంటలకు దిగుబడి ఆధారంగా గాని, వాతావరణం ఆధారంగా గాని నష్టం వాటిల్లినట్లయితే పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. హెచ్.ఓ రమేష్ బాబు ప్రస్తుతం ఉద్యానవన శాఖలోని పథకాలను గురించి తెలిపారు. పశుసంవర్ధక శాఖ ద్వారా ఆర్.యస్.కె లలోని వెటర్నరీ అసిస్టెంట్స్ ప్రస్తుతం పశుగణన చేపట్టడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ పశు గణన చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద యాచవరం, పెద్ద నాగులవరం ఆర్ యస్ కె సిబ్బంది జయంతి, నవ్య భారతి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి పాఠశాలలో ఉచిత నేత్ర వైద్యశిబిరం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 30)
మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి పాఠశాల నందు బుధవారం విద్యార్థులకు ఉచిత భారీ కంటి వైద్య శిబిరాన్ని మోడరన్ ఐ కేర్ హాస్పిటల్, ఒంగోలు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అందరు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న విద్యార్థుల గురించి తల్లిదండ్రులకు తెలియపరచడం జరిగింది. కంటి చూపు మెరుగుపడుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను మోడరన్ ఐ కేర్ హాస్పిటల్ వారు విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ , సెక్రటరీ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" కనుక ఈ సంవత్సరం మొదటిగా ఉచిత శిబిరం కంటి పరీక్షలతో నిర్వహించామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని శిబిరాలను నిర్వహిస్తామని, విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యాన్ని కూడా సంరక్షించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఒంగోలు మోడ్రన్ ఐ కేర్ హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాసవి విద్యానికేతన్‌లో ముందస్తు దీపావళి వళి సంబరాలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, అక్టోబర్ 30)
స్థానిక మార్కాపురంలోని వాసని విద్యానికేతన్ నందు ప్రిన్సిపల్ డైరెక్టర్ కే రంగయ్య, ఏకే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి సంబరాలు అట్టహాసంగా జరిగాయి. సత్యభామ నరకాసురుణ్ణి వధించిన సందర్భంగా చెడు పై మంచి గెలిచిన సందర్భంగా, కీడు అదే చీకటిని పారదోలి మంచి అనే వెలుగులు విరజమ్మే కాంతులతో దీపావళి జరుపుకుంటామని, అని రంగయ్య ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో పిల్లలచే కాకరొత్తులు కల్పించి బాణాసంచా తో దీపాల తో అంగరంగ వైభవంగా పూజ చేసి ప్రతి విద్యార్థినీ, విద్యార్థులతో బాణాసంచా కాల్పించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరూ ఆనందంగా ముందస్తు దీపావళిని జరుపుకున్నారు.





# రైతుల సమస్యలు తీర్చడమే గ్రామ సభల ఉద్దేశం

## డిప్యూటీ తహసీల్దార్ కే కిషోర్ కుమార్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 30)
మండలంలో రీసర్వే జరిగిన గ్రామాలలో, రీ సర్వే పూర్తయిన దాసళ్ళపల్లి గ్రామంలో కొత్తగా ఇచ్చిన గ్రామ పట్టాదార్ పాస్ పుస్తకాలు వలన కలిగిన ఇబ్బందులను పొలం విస్తీర్ణము, తప్పుగా వచ్చిన పేర్లు, జాయింట్ ఎల్పిఎం తప్పులు తెలుసుకుని, వారి నుండి అర్జీలు స్వీకరించుటకు బుధవారం దాసల్లపల్లి గ్రామంలో సరి చేసేందుకు గ్రామసభ నిర్వహించినట్లు డిప్యూటీ తహసీల్దార్ కే.కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. మొత్తం స్వీకరించిన అర్జీలు 47, జాయింట్ ఎల్‌పీఎంలు 22, పట్టాదారు పేరు నమోదుకు 19, విస్తీర్ణం సవరణకు 5, పేరు సవరణకు 1, వెరసి 47 అర్జీలు స్వీకరించడం జరిగింది. గ్రామ సభకు డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ సర్వేయర్ లక్ష్మీ నారాయణ, శ్రీనివాసరెడ్డి, అజీష్, గ్రామ రెవెన్యూ అధికారి పరశురాం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, దాసళ్ళపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లావుల రాజమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 30)
కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన అన్నారు. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగ ఆనందాల మధ్య జరుపుకోవాలని సూచించారు. చీకటి పై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి.. ప్రజల జీవితాల్లో ఆనంద కాంతులు నింపాలని, తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని దివ్య వెలుగులో ప్రతి కుటుంబ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు..



# మంత్రి ఆనంకు పలువురు స్వాగతం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)
ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టి ఒంగోలు సమన్వయ కమిటీ మీటింగ్ కు తొలిసారి రావడంతో మంత్రికి స్వాగతం పలికారు ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి బండారు మదన్, టిడిపి నాయకులు గుర్రాల రాజ్ విమల్, తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 30)
భారతీయ పండుగలన్నిటిలో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి అందరు జరుపుకొనే పండుగ దీపావళి. చీకట్లను పారద్రోలి వెలుగును తెచ్చేదానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి,భారతీయ సంస్కృతికి ప్రతీకయే దీపావళి పండుగ.బ్రహ్మ దేవుని వరంతో దేవతలను బాధితుస్తున్న నరకాసురుని ఆశ్వీయుజ కృష్ణపక్ష చతుర్థి నాడు శ్రీకృష్ణభగవానుడు సత్యభామ సమేతుడై వధించి సాధించిన విజయానికి గుర్తుగా ఆ మరుసటి రోజు అమావాస్యనాడు దీపావళి పండుగను ప్రజలు ఆనందంతో జరుపుకుంటారు. ప్రతి ఇంటా వెలుగులతో శ్రీలక్ష్మీదేవి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి, బాణసంచా ప్రమాదం కనుక సాంప్రదాయ బద్ధమైన వస్తువులతోనే ఈ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ ప్రకాశం జిల్లా ప్రజలకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కలిసిన కావలి రెండో పట్టణ సిఐ గిరిబాబు



(షణ్ముఖ వెలుగు, కావలి, అక్టోబర్ 30)
కావలి రెండవ పట్టణ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గిరిబాబు, కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వెయ్యాలని, శాంతి భద్రతలను కాపాడాలని సిఐని ఎమ్మెల్యే కోరారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 30)
చీకటిపై 'వెలుగు', చెడుపై 'మంచి' విజయానికి ప్రతీక దీపావళి అని, చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని, ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగ జరుపుకోవాలని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ కోరారు.

# హనుమంతరావు అంతిమయాత్రలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర





(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 30)
రోడ్డు ప్రమాదంలో నుచ్చుపొద గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు దేవరపు హనుమంతరావు అక్కడికక్కడే మంగళవారం మృతి చెందాడు. బుధవారం జరిగిన అంతిమయాత్రలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఆయన మృతదేహానికి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# నవంబర్ 1న ఆత్మకూరులో దీపం పథకం 2 ప్రారంభించనున్న మంత్రి ఆనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 30)
రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఈ నెల 31వ తేదీ నెల్లూరులో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. నవంబర్ 1వ తేదీన ఉదయం 11 గంటలకు ఆత్మకూరులో దీపం పథకం2 ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. 2వ తేదీన నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే డిఆర్సి సమావేశంలో పాల్గొంటారు. 3 తేదీ నెల్లూరులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొని, 4వ తేదీన ఇన్‌చార్జి మంత్రి హోదాలో ఒంగోలు జిల్లా డిఆర్‌సి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ఒంగోలు నుండి విజయవాడ వెళతారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 30)
ఈ దీపావళికి నియోజకవర్గ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నిండి, నియోజకవర్గం లోని ప్రతి ఇంట దీపకాంతులతో సుఖసంతోషాలు వెల్లివిరవాలని కోరుకుంటూన్నాను. చీకటిని తరిమి కొట్టి వెలుగులు నింపే ఈ దీపావళి పండగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండగను జరుపుకోవాలని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గం ప్రజలందరికీ కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఇంటా దీపలు వెలగాలి ప్రమాదానికి దూరంగా దీపావళి జరుపుకోవాలి

## గీతం విద్యాసంస్థలు చైర్మన్ లక్ష్మణరావు

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 30)
దీపావళి పండుగ సందర్భంగా పిల్లలు తల్లి దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలని గీతం విద్యాసంస్థల చైర్మన్ లక్ష్మణ రావు పిలుపు ఇచ్చారు. దీపావళి పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టపాసులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలనని పాఠశాల విద్యార్థులకు ఆయన హితవు చెప్పారు. దీపావళి ఇంటిలో వెలుగులు నింపేదిగా ఉండాలి అత్యుత్సాహం తో విషాదాలు నింపే విధంగా ఉండ కూడదు అని ఆయన అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం ఉందని అది అధర్మం పై న్యాయందే విజయం అని అర్థం చేసుకోవాలన్నారు. బుధవారం దీపావళి పండుగ సందర్భంగా గీతం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ తాజ్ రుద్దీన్ ఇంచార్జి రాణి పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com